


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## ఆదివాసీల చెంతకు 'అమ్మ'

2

# పసుపు సైన్యం సారథులు వీరే!


# సింహభాగం పదవులు బడుగులకే

- పార్లమెంట్ నియోజకవర్గాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ప్రకటన
- 25 లోక్‌సభ స్థానాలకు నేతల నియామకం
- బీసీలకు 8, ఎస్సీలకు 4, ఎస్టీ, మైనారిటీకు ఒక్కొక్కటి
- 5 అధ్యక్ష స్థానాలు మహిళలకు



పార్లమెంటు నియోజకవర్గాల (జిల్లా) రథసారథులను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. ఈ మేరకు లోకసభ నియోజకవర్గ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల జాబితాను పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు ఖరారు చేయగా ఆదివారం జాబితాను పార్టీ అధికారికంగా ప్రకటించింది. వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం, నాయకుల సామర్థ్యం, సీనియారిటీ, పార్టీ పట్ల విధేయత, రాజకీయ అనుభవం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగానే పదవులకు నేతలను ఎంపిక చేశారు.

2



## ప్రతి అడుగులోనూ తోడుగా..!

### - సతీమణి బ్రాహ్మణికి మంత్రి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): తన సతీమణి నారా బ్రాహ్మణి జన్మదినం సందర్భంగా ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో భావోద్వేగభరితంగా పోస్ట్ చేశారు. అన్ని సందర్భాల్లోనూ తనకు వెన్నుదన్నుగా ఉంటూ వెన్నంటి నడుస్తున్న జీవిత భాగస్వామిని కొనియాడుతూ చేసిన పోస్ట్‌కు నదీ తీరంలో దిగిన ఫొటోను జత చేశారు. 'హ్యాపీ బర్త్ డే బ్రాహ్మణి. కష్టాల్లోనూ, సుఖాల్లోనూ, ప్రశాంతతలోనూ, గందరగోళంలోనూ నాకు నువ్వు ఎప్పుడూ అండగా ఉన్నావు. దేవాన్ష్‌కు ప్రియమైన తల్లివి. నువ్వు ఒక రాక్ స్టార్ సీఈఓవి కూడా. ప్రతి అడుగులో నాకు తోడుగా నడుస్తున్నావు. నీకు ఎప్పటికీ నేను కృతజ్ఞుడిని అంటూ తన ప్రేమపూర్వక సందేశాన్ని ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్టు చేశారు.

## పూర్తి ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించండి

### - జగన్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బర్త్‌డే విషెస్

వైఎస్ జగన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో చంద్రబాబు ఒక సందేశం పోస్ట్ చేశారు. వైఎస్ జగన్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన దీర్ఘాయుష్షును, మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని చంద్రబాబు కాంక్షించారు. ఇలాఉంటే విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కూడా ఎక్స్ వేదికగా వైఎస్ జగన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి సంపూర్ణ ఆరోగ్యంతో చిరకాలం జీవించాలని కోరుకుంటున్నానన్నారు.

## ప్రజలు, దాతల సహకారంతో..

# 29 ఏళ్లుగా ప్రజాసేవలో ఎన్టీఆర్ ట్రస్ట్



- ఎన్టీఆర్ స్ఫూర్తితో ట్రస్ట్ ప్రారంభించిన చంద్రబాబు
- తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు, 22.64 లక్షల మందికి వైద్య సేవలు
- గిరిజనులు ఆరోగ్యంగా ఉండాలనే ఉచిత వైద్య పరీక్షలు
- రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో నారా భువనేశ్వరి

- ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్, జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో వైద్య శిబిరం

3

*అల్లూరి జిల్లా రంపచోడవరంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగావైద్య శిబిరాన్ని నారా భువనేశ్వరి ఆదివారం ప్రారంభించారు. తమ దగ్గరకు వచ్చిన భువనమ్మకు గిరిజనులు సాంప్రదాయ కొమ్ము నృత్యాలతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన భువనమ్మ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ శిబిరంలో 12 రకాల వైద్య సేవలను ప్రారంభించిన ఆమె, గిరిజన ప్రాంతాల్లోని ప్రతి ఇంటా ఆరోగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లని నమ్మిన దివంగత నేత ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజా సేవలో నిరంతరాయంగా ముందుకు వెళుతోందన్నారు. ఇందుకు దాతలు, ప్రజలు కూడా ఎంతగానో సహకరిస్తున్నారన్నారు.*

## నిండు జీవితానికి రెండు చుక్కలు

- రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో
- పలు ప్రాంతాల్లో పాల్గొన్న మంత్రులు
- పోలియో రహిత సమాజానికి పిలుపు

లోపలి పేజీల్లో..

## అత్యంత నాణ్యతతో టిడ్కో ఇళ్లు

- లబ్ధిదారుల కల సాకారం చేశాం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- మండపేటలో అభివృద్ధి పనుల ప్రారంభం

4






5

## అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

- మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపు
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్టీఆర్ ఎనలేని కృషి: టీడీ జనార్దన్
- దుబాయ్‌లో ఘనంగా 'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' ఆవిష్కరణ

## వైసీపీ ప్రభుత్వంలో ఆలయాల నిర్లక్ష్యం

- పూజా కైంకర్యాలకు కూడా నోచుకోలేదు
- కూటమి వచ్చాక అభివృద్ధికి ఉమ్మడి ప్రణాళిక
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



4

చైతన్యరథం







## ఆదివాసీల చెంతకు 'అమ్మ'

అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరంలో ఎన్టీఆర్ ట్రస్ట్ మెనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆదివారం పర్యటించారు. మొదట సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘనస్వాగతం పలికారు. యూత్ సెంటర్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ అండ్ జీఎస్ఆర్ హాస్పటల్స్ సహకారంతో ఉచిత మెగావైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అందరి వద్దకూ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఎన్టీఆర్ ట్రస్టుకు రూ.1 లక్ష విరాళం అందించిన కందుల సాయిని భువనేశ్వరి అభినందించారు. అనంతరం ఆదివాసీ మహిళలతో కలిసి భువనేశ్వరి థింసా నృత్యం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, మాజీ ఎమ్మెల్యేలు, నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### సీతపల్లిలో భువనమ్మకు ఘనస్వాగతం

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం సీతపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ మెనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి ఆదివారం ఎమ్మెల్యే శిరీషా దేవి ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్న భువనమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# పసుపు సైన్యం సారథులు వీరే!

# సింహభాగం పదవులు బడుగులకే

- **పార్లమెంట్ నియోజకవర్గాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ప్రకటన**
- **25 లోక్‌సభ స్థానాలకు నేతల నియామకం**
- **బీసీలకు 8, ఎస్సీలకు 4, ఎస్టీ, మైనారిటీకు ఒక్కొక్కటి**
- **5 అధ్యక్ష స్థానాలు మహిళలకు**

అమరావతి (చైతన్యరథం): పార్లమెంటు నియోజకవర్గాల (జిల్లా) రథసారథులను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. ఈ మేరకు లోకసభ నియోజకవర్గ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల జాబితాను పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు ఖరారు చేయగా ఆదివారం జాబితాను పార్టీ అధికారికంగా ప్రకటించింది. వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం, నాయకుల సామర్థ్యం, సీనియారిటీ, పార్టీ పట్ల విధేయత, రాజకీయ అనుభవం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగానే పదవులకు నేతలను ఎంపిక చేశారు.

క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేలా నాయకులను ఎంపిక చేసి పదవులు కేటాయించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే యువనేతలకు ప్రాధాన్యత ఇచ్చారు. పదవుల కేటాయింపులో సీనియర్లు, జూనియర్లకు మధ్య సమతూకం పాటించారు. భవిష్యత్తు నాయకత్వాన్ని సిద్ధం చేసే క్రమంలో చురుగ్గా ఉండే యువతకు, వివాదరహిత నేతలకు జిల్లా పగ్గాలు అప్పగించారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించారు. సోషల్ ఇంజనీరింగ్‌లో భాగంగా బడుగులకు ఎక్కువ పదవుల కేటాయించారు. పార్టీకి మూలస్తంభాలైన బీసీలకు సింహభాగం పదవులు కేటాయించారు. 25 పార్లమెంట్ అధ్యక్షులకు గాను 14 స్థానాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేటాయించారు. అందులో బీసీలకు 8, మైనార్టీలకు 1, ఎస్సీలకు 4, ఎస్టీలకు ఒకటి, ఓసీలకు 11 చోట్ల అవకాశం కల్పించారు.

మహిళలకు కూడా ఎక్కువ సంఖ్యలోనే ప్రాతినిధ్యం కలిపించారు. 5గురు మహిళలకు పార్లమెంట్ అధ్యక్ష స్థానాలు కేటాయించారు. మోజోరు తేజోవతి, గద్దె అనూరాధ, పనబాక లక్ష్మి, గుడిశె కృష్ణమ్మ, గౌరు చరితారెడ్డిలకు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. నలుగురు ఎమ్మెల్యేలకు పార్లమెంట్ అధ్యక్ష పదవులు అప్పగించారు.

ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణ, ఉగ్ర నరసింహారెడ్డి, గౌరు చరితా రెడ్డి, ఎంఎస్ రాజులకు పార్లమెంట్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చారు. కీలక పార్లమెంట్ నియోజకవర్గాల బాధ్యతలను పార్టీ అధిష్టానం సీనియర్ నేతలకు అప్పగించింది. నెల్లూరు పార్లమెంట్‌కు బీదా రవిచంద్ర, విజయవాడ పార్లమెంటుకు గద్దె అనూరాధ, తిరుపతి పార్లమెంటుకు పనబాక లక్ష్మీ నియామకం ఈ కోవలోనే చూడాలి. గోదావరి జిల్లాల్లో సామాజిక సమీకరణాల ఆధారంగా పదవుల కేటాయింపు జరిగింది. క్షత్రియ సామాజిక వర్గం నుంచి మంతెన రామరాజు, కాపు సామాజిక వర్గం నుంచి జ్యోతుల నవీన్, శెట్టి బలిజ సామాజిక వర్గం నుంచి గుత్తల సాయికి పార్లమెంట్ అధ్యక్ష పదవులు అప్పగించారు.

**తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు**

| క. స | పార్లమెంట్ | అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి |
|---|---|---|---|
| 1. | అనకాపల్లి | బత్తుల తాతయ్య బాబు | లాలం కాశి నాయుడు |
| 2. | అరకు(ఎస్టీ) | మోజోరు తేజోవతి | దత్తి లక్ష్మణరావు |
| 3. | శ్రీకాకుళం | మోదవలస రమేశ్ | పీరికట్ల విఠల్ రావు |
| 4. | విశాఖపట్నం | చోడే వెంకట పట్టాభిరాం | లొడగల కృష్ణ |
| 5. | విజయనగరం | కిమిడి నాగార్జున | ప్రసాదుల వరప్రసాద్ |
| 6. | అమలాపురం | గుత్తల సాయి | పాలం రాజు |
| 7. | ఏలూరు | బడేటి రాధాకృష్ణ | ముత్తారెడ్డి జగ్గవరపు |
| 8. | కాకినాడ | జ్యోతుల నవీన్ | పెంకే శ్రీనివాస్ బాబా |
| 9. | నర్సాపురం | మంతెన రామరాజు | పితాని మోహన్ రావు |
| 10. | రాజమండ్రి | బొడ్డు వెంకట రమణ చౌదరి | కాసి నవీన్ |
| 11. | బాపట్ల | సలగల రాజశేఖర్ బాబు | నక్కల రాఘవ |
| 12. | గుంటూరు | పిల్లి మాణిక్యరావు | పోతినేని శ్రీనివాసరావు |
| 13. | మచిలీపట్నం | వీరంకి గురుమూర్తి | గోవు సత్యనారాయణ |
| 14. | నర్సరావుపేట | షేక్ జానే సైదా | నల్లపాటి రామచంద్ర ప్రసాద్ |
| 15. | విజయవాడ | గద్దె అనురాధ | చెన్నుబోయిన చిట్టిబాబు |
| 16. | చిత్తూరు | షణ్ముగ రెడ్డి | వై.సునీల్ కుమార్ చౌదరి |
| 17. | నెల్లూరు | బీద రవిచంద్ర | చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి |
| 18. | ఒంగోలు | ఉగ్ర నరసింహా రెడ్డి | కొఠారి నాగేశ్వరరావు |
| 19. | రాజంపేట | సుగవాసి ప్రసాద్ బాబు | పఠాన్ ఖాదర్ ఖాన్ |
| 20. | తిరుపతి | పనబాక లక్ష్మీ | డాలర్ దివాకర్ రెడ్డి |
| 21. | అనంతపురం | పూల నాగరాజు | జి.శ్రీధర్ చౌదరి |
| 22. | హిందూపూర్ | ఎం.ఎస్. రాజు | హనుమప్ప |
| 23. | కడప | చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి | వై.ఎస్ జబీవుల్లా |
| 24. | కర్నూలు | గుడిశె కృష్ణమ్మ | పూల నాగరాజు యాదవ్ |
| 25. | నంద్యాల | గౌరు చరితారెడ్డి | ఎన్.ఎం.డి. ఫిరోజ్ |

చైతన్యరథం

## ప్రజలు, దాతల సహకారంతో..

# 29 ఏళ్లుగా ప్రజాసేవలో ఎన్టీఆర్ ట్రస్ట్

- ఎన్టీఆర్ స్ఫూర్తితో ట్రస్ట్ ప్రారంభించిన చంద్రబాబు
- తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు, 22.64 లక్షల మందికి వైద్య సేవలు
- గిరిజనులు ఆరోగ్యంగా ఉండాలనే ఉచిత వైద్య పరీక్షలు
- రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో నారా భువనేశ్వరి
- ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్, జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో వైద్య శిబిరం



రంపచోడవరం (చైతన్యరథం): సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్, జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి భువనేశ్వరి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ అప్యాయంగా పలకరించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

### కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం

ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ట్రస్ట్ ప్రారంభించారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలని ట్రస్టును ఏర్పాటు చేశారు. చంద్రబాబు అనుకున్న విధంగానే నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నాను. వైద్య సేవలు, విద్యా, మహిళా సాధికారతకు ఆలోచన చేసి అందుకు తగ్గ సాయం అందిస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ వైద్య శిబిరంలో పరీక్షల అనంతరం అత్యవసర సేవలు అందించాల్సి వస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు, ప్రభుత్వ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం. ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి తమవంతు సహకారం అందిస్తున్నారని భువనేశ్వరి తెలిపారు.

### ప్రజలు, దాతల సహకారంతో..

ట్రస్ట్ ఏర్పాటు చేశాక రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు నిర్వహించి 22.64 లక్షల మందికి వైద్య సేవలు అందించామని భువనేశ్వరి తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం రూ.22.97 కోట్ల విలువైన మందులను బాధితులకు పంపిణీ చేశామన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా సేవలు అందించాలని 2,083 మొబైల్ క్యాంపులు ద్వారా వైద్య సేవలు అందించాం. అలాగే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాథ పిల్లలను కూడా చదివిస్తున్నాం. 2,113 మంది అనాథలకు విద్యను అందించడమే కాకుండా వారికి అవసరాలు తీర్చుతున్నాం. పేదపిల్లలకు రూ.3.5 కోట్ల మేర స్కాలర్‌షిప్‌లతో పాటు మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు ఆర్థిక సాయం అందించాం. వైజాగ్, హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో 4 బ్లడ్ బ్యాంకుల ద్వారా 5 లక్షల యూనిట్ల రక్తం సేకరించి 9.18 లక్షల మందికి అందించాం. ఇదంతా ప్రజలు, దాతల సహకారంతోనే సాధ్యమైంది. ట్రస్ట్ తరపున ఏ కార్యక్రమం చేపట్టినా దాతలు ముందుకొస్తున్నారు. పేదల కోసం ట్రస్ట్ ఖర్చు చేస్తున్న నిధులకు దాతలు సహకారం అందిస్తున్నారు. దాతలు మాపై ఉంచిన నమ్మకమే తమ బలమని భువనేశ్వరి అన్నారు.

### ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు : ఎమ్మెల్యే శిరీషాదేవి

వెనకబడ్డ తమ ప్రాంతంలో ఇన్ని రకాల ఉచిత సేవలు అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సికెల్ సెల్ వ్యాధి ఎక్కువగా ఉందని, ఈ వ్యాధికి ఎప్పటికప్పుడు రక్తం ఎక్కిస్తూనే ఉండాలని తెలిపారు. ఈ నేపథ్యంలో రంపచోడవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని భువనేశ్వరిని కోరగానే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎన్టీఆర్ ఒకప్పుడు ఈ ప్రాంతంలోనే బస చేశారు. గిరిజనుల జీవన పరిస్థితులు చూసి జీడి మామిడి మొక్కలు అందించి ప్రోత్సహించారు. అరకులో కాఫీ పంటలు ఎలాగో ఇక్కడ జీడికి అంత ప్రాధాన్యత ఉంది. ఉండటానికి ఇళ్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట అందించారు. కిలో బియ్యం రెండు రూపాయలకు పేదలను దృష్టిలో పెట్టుకుని ఆమలు చేసిన కార్యక్రమమే. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారని ఎమ్మెల్యే మిరియాల శిరిషా కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ... ఏజెన్సీలో ఉచిత వైద్య క్యాంప్ ద్వారా సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. వరదల సమయంలో భువనేశ్వరి తల్లిలా మనల్ని ఆదుకున్నారని, ట్రస్ట్ తరపున మందులు, దుప్పట్లు, కూరగాయలు, నిత్యావసరాలు అందించారని తెలిపారు.

### మెగా వైద్య శిబిరంలో ఉచితంగా 12 రకాల వైద్య సేవలు

వైద్య శిబిరంలో 12 రకాల ఉచిత సేవలను అందించారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఆర్థోపెడిక్స్, యూరాలజీ, ఆంకాలజీ, డెర్మటాలజీ, పల్మనాలజీ, కంటి, దంత చికిత్సలు, మహిళా, పిల్లల వైద్యం వంటి 12 రకాల సేవలను భువనేశ్వరి ప్రారంభించారు. జీఎస్ఆర్ న్యూరో ఆసుపత్రి డాక్టర్ల ద్వారా న్యూరాలజీ, మెదడు, వెన్నుపూస, నరాల సేవలను కూడా ప్రారంభించారు. న్యూట్రిఫిల్ ద్వారా జీవన శైలి, హైజీన్, మధుమేహం, రక్తపోటు, పోషకాహార మార్గదర్శకాలు, పిల్లల వృద్ధి, బరువు, పోషకాహారం పరీక్ష వంటి వాటిపై నిపుణులైన డాక్టర్లు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు తరలివచ్చారు.













# పోలియో నిర్మూలనకు సమష్టిగా కృషిచేద్దాం



**- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

**- బనగానపల్లెలో పల్స్‌పోలియో కార్యక్రమం**

బనగానపల్లె(చైతన్యరథం): పట్టణంలోని ప్రియదర్శిని పాఠశాల లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రె డ్డి పాల్గొన్నారు. చిన్నారులకు స్వయంగా పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నా మని తెలిపారు. రెండు పోలియో చుక్కలు చిన్నారుల నిండు జీవితానికి భరోసా.. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేద్దాం.. ఆరోగ్యకరమైన సమా జాన్ని నిర్మించు కుందామని పిలుపు నిచ్చారు. సమాజం నుంచి పోలియోను శాశ్వతంగా నిర్మూ లించేందుకు సమష్టిగా కృషి చేద్దామని కోరారు. చిన్న ఆలోచనలే.. అభివృద్ధికి మార్గాలు

# అత్యంత నాణ్యతతో టిడ్కో ఇళ్లు

- **షేర్ వాల్ టెక్నాలజీతో నిర్మాణం**
- **లబ్ధిదారుల కల సాకారం చేశాం**
- **పురపాలక మంత్రి పొంగూరు నారాయణ**
- **మండపేటలో అభివృద్ధి పనుల ప్రారంభం**
- **మున్సిపాలిటీకి రూ.5.95 కోట్లు విడుదల**



మండపేట(చైతన్యరథం): అంబేద్కర్ కోనసీమ జిల్లా మం డపేటలో ఆదివారం పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే జోగేశ్వరరావుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిర్మాణం పూర్తి చేసు కున్న 960 టిడ్కో ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. మండపేటలో నిర్మాణం పూర్తయిన రోడ్లు, డ్రైన్లు, స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. పార్కుల అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.68.5 లక్షలతో చేపట్టిన మున్సిపల్ కార్యాలయ ఆధునికీకరణ పనులు, సోలార్ సిస్టమ్‌ను ప్రారంభించారు. మండపేట మున్సిపాలిటీ పరిధిలో రూ.18 లక్షల వ్యయంతో చేపట్టిన ఫౌంటెయిన్‌లను ప్రారంభించారు. మండపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు రూ.5.95 కోట్లు విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014-19లో పేదల కోసం అత్యంత నాణ్యతతో ఇళ్లు కట్టించాలని సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్ట్ నాకు అప్పగించారు. ఎంత డబ్బు ఖర్చయినా పర్వాలేదు...ప్రతి తల్లి కుటుంబంతో ఆనందంగా ఉండేలా ఇళ్లు కట్టించాలని చెప్పారు. అమరావతి నిర్మాణం కోసం విదేశాలకు వెళ్లినప్పుడు పేదల ఇళ్ల నిర్మాణం అధ్యయనం చేశాను. షేర్ వాల్ టెక్నాలజీతో పేదలకు ఇళ్లు కట్టింది ఏపీ మాత్రమే. టిడ్కో ఇళ్లలో టైల్స్, బ్లాక్ గ్రానైట్, షింక్ ఏర్పాటు చేశాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే షేర్ వాల్ టెక్నాలజీతో ఇళ్లు కట్టాం. పేద కుటుంబం నుంచి వచ్చిన నాకు పేదల ఇబ్బందులు ఎలా ఉంటాయో తెలుసు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లలో అనేక అక్రమాలకు పాల్పడింది. గత ప్రభుత్వం ఇళ్లు కట్టకుండా పేదల పేరు మీద లోన్లు తీసుకుని ఆ నిధులు మళ్లించింది. బ్యాంకుల నుంచి లబ్ధిదారులకు ఒత్తిడి వస్తుంటే 140 కోట్లు ఈ ప్రభుత్వం చెల్లించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేలా ముందుకెళ్తున్నాం. వచ్చే జూన్ నాటికి అన్ని వసతులతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.

# వైసీపీ ప్రభుత్వంలో ఆలయాల నిర్లక్ష్యం



- **పూజా కైంకర్యాలకు కూడా నోచుకోలేదు**
- **కూటమి వచ్చాక అభివృద్ధికి ఉమ్మడి ప్రణాళిక**
- **దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
- **కేదారేశ్వర ఆలయం, పుష్కరఘాట్ల సందర్శన**

ఆచంట(చైతన్యరథం): పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న కేదారేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. స్థానిక ఎమ్మె ల్యే పితాని సత్యనారాయణతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి ఆనంకు ఆలయ సిబ్బంది, దేవాదాయ శాఖ అధికారులు స్వాగతం పలికారు. కేదారేశ్వర స్వామి ఆల య విశిష్టత, చారిత్రక ప్రాముఖ్యతపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలపై దృష్టిసారిం చాలని సూచించారు. వచ్చే 2027 గోదావరి పుష్కరాల నిర్వహణ నేపథ్యంలో పుష్కర ఘాట్లను సందర్శించి పరిశీలిం చారు. పుష్కరాల ఏర్పాట్లు ఘనంగా చేపట్టాలని, ముందస్తు ప్రణాళిక అవసరమని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో ఆధ్యాత్మికత కనుమరుగు అయిపోయింది. అనేక ఆలయాలు పూజా కైంకర్యాలకు కూడా నోచుకోలేదు. వైసీపీ ప్రభుత్వంలో ఆలయాలను నిర్లక్ష్యం చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక ఆలయాల అభివృద్ధికి ఉమ్మడి ప్రణాళికను రూపొందించాం. సనాతన ధర్మాన్ని కాపాడాలని మాట ఇచ్చాం... నెరవేస్తు న్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక సామాన్య ప్రజానీకానికి దైవాన్ని దగ్గర చేస్తామని హామీ ఇచ్చాం. ఆగమ పండితుల వ్యవహారం, ఆలయాల్లో చేయాల్సిన పూజా కైంకర్యాలు ఆలయ పండితులే చేయాలని ఆదేశాలు ఇచ్చాం. వేదం చదివిన వేద పండితులు సంభావన కింద నెలకు రూ.3000 ఇస్తున్నాం. బ్రాహ్మణులకు, నాయి బ్రాహ్మణులకు పాలక వర్గాల్లో స్థానం ఉండాలని మరో ఇద్దరి సభ్యులను కలిపి చట్టం మార్చి వారికి ప్రాధాన్యత ఇచ్చాం. ఎన్నికల వాగ్దానం మేరకు రూ.10 వేలు దూప దీప నైవేద్యాలకు కింద ఇస్తున్నాం. రాష్ట్రంలో మొత్తం 5821 ఆల యాలకు ఈ నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం దూప దీప నైవేద్యాల కింద ఈ నిధులను 141 ఆలయాలకు ఇస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయాలు అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని వివరించారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు



- **పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం**
- **మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పిలుపు**

రాయచోటి(చైతన్యరథం): పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందనన్నారు. ఇప్పటికే పోలియో దాదాపు నిర్మూలింప బడినప్పటికీ, ముందు జాగ్రత్తగా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఐదేళ్ల లోపు చిన్నారులు సుమారు 1,78,150 మందికి పోలియో చుక్కలను వేసేందుకు 1615 పోలియో కేంద్రాలను, 3230 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలోని 788 హైరిస్క్ ప్రాంతాలలో ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియోచుక్కలు వేయించి, వారి భవిష్యత్తును సురక్షితం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపా రు. 54 మొబైల్ బృందాలు ఇందుకోసం పనిచేస్తున్నాయన్నారు. ఒక్క చిన్నారి కూడా ఈ చుక్కల కార్యక్రమానికి దూరం కాకూడ దని, క్షేత్రస్థాయిలో అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు సమన్వ యంతో పనిచేసి నూరుశాతం లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించ డానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ నెల 22, 23 వ తేదీలలో రెండురోజుల పాటు ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేస్తారని తెలిపారు.

# సోదరుడు గురుమూర్తికి శుభాకాంక్షలు

**- నందమూరి రామకృష్ణ**

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ (కృష్ణా జిల్లా) అధ్యక్షుడిగా నియమితులైన వీరంకి గురుమూర్తికి దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సోదర సమానుడైన గురుమూర్తి పార్టీకి అందించిన సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించిన పార్టీ అధినేత చంద్రబాబుకు, పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ముఖ్యంగా పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కార్యకర్తలకు వీర సైనికుడిలా అండగా నిలబడి పార్టీకి గురుమూర్తి సేవలందించారన్నారని రామకృష్ణ కొనియాడారు.



# గ్రీన్ ఎనర్జీకి రాయలసీమ అత్యంత అనుకూలం

- పీఎం సూర్యఘర్‌కు విస్తృత ప్రచారం కల్పించాలి
- సూర్యఘర్, కుసుమ్ పథకాలతో విద్యుత్ చార్జీల ఊరట
- వినియోగదారులకు 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



తిరుపతి (చైతన్యరథం): గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి రాయలసీమ అత్యంత అనుకూలమైన ప్రాంతమని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా మంత్రి గొట్టిపాటి ఆదివారం తిరుపతి నగరంలో పర్యటించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఎనర్జీ ఎగ్జిబిషన్‌కు హాజరైన మంత్రి, విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలను ఆసక్తిగా తిలకించారు. ఇంధన పొదుపు, గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ టెక్నాలజీలపై ఆధారపడి రూపొందించిన ప్రాజెక్టుల వివరాలను మంత్రికి విద్యార్థులు వివరించారు. విద్యార్థుల సృజనాత్మకతను మంత్రి ప్రశంసిస్తూ, భవిష్యత్తు ఇంధన రంగానికి ఇవి దిశానిర్దేశకంగా నిలుస్తాయని అన్నారు.

ఎగ్జిబిషన్ సందర్భంగా పీఎం సూర్యఘర్, కుసుమ్, స్మార్ట్ మీటర్ల ప్రాజెక్టులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పథకాలకు మరింత విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు కట్టుబడి ఉందని, కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఇన్నోవేషన్ హబ్‌ను తీసుకొచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇంధన రంగంలో నూతన ఆలోచనలతో ముందుకు వచ్చే యువతకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్విజ్, వక్తృత్వం, వ్యాసరచన పోటీల్లో విజేతలకు మంత్రి బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన ముగింపు సభలో మంత్రి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి రాయలసీమ అత్యంత అనుకూలమైన ప్రాంతమని పేర్కొన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ జిల్లాల్లో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.

భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తున్నామని, పగటిపూట ఉత్పత్తయ్యే సౌర విద్యుత్‌ను బ్యాటరీ స్టోరేజ్ సిస్టం ద్వారా భద్రపరిచి అవసరానికి వినియోగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి వినియోగదారుడికి 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా కరెంట్ బిల్లులను తగ్గించుకోవచ్చని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సబ్సిడీ కూడా అందుతుందని, ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ శాఖ చేపడుతున్న ప్రాజెక్టులను విద్యార్థులు సందర్శించేలా అనుమతి ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తూ, విద్యార్థుల ప్రతిభను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

- మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపు
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్టీఆర్ ఎనలేని కృషి: టీడీ జనార్దన్
- దుబాయ్‌లో ఘనంగా 'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' ఆవిష్కరణ



దుబాయ్ (చైతన్యరథం): అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని తెలుగు ప్రజలకు ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపు ఇచ్చారు. దుబాయ్‌లో జరిగిన తెలుగువారి ఆత్మీయ సమ్మేళనంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, రాజకీయ కార్యదర్శి టీడీ జనార్దన్, విక్రమ్ పూల రూపొందించిన 'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' పుస్తకంతో పాటు దాని ఆడియో ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ముఖ్యంగా 1984లో జరిగిన చారిత్రాత్మక రాజకీయ పరిణామాలు, ప్రజల మద్దతుతో ఎన్టీఆర్ సాధించిన విజయం రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయాలు, పోరాట పటిమ నేటి తరానికి మార్గదర్శకమన్నారు.

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్టీఆర్ చేసిన కృషి అనిర్వచనీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన స్ఫూర్తితో యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అన్న ఎన్టీఆర్ అపూర్వమైన వ్యక్తిత్వాన్ని స్మరిస్తూ, 1984 నాటి కీలక రాజకీయ పరిణామాలను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, పోరాట పటిమతో జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సినీ రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ చేసిన కృషిని, ఆయన నెలకొల్పిన ఉన్నత ప్రమాణాలను ప్రస్తావించారు. ఆంధ్రదేశానికి ఎంతోమంది ముఖ్యమంత్రులు పాలించిన అందరికి గుర్తుండిపోయేది ఒక్క ఎన్టీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. తెలుగునాట రాజకీయాల్లో ఎన్టీఆర్ ముందు ఎన్టీఆర్ తర్వాత అన్నట్టుగా పాలనా సాగిందని చెప్పారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని తాము ఎన్టీఆర్ సిద్ధాంతాలను, భావజాలాన్ని ముందుతరానికి, తర్వాత తరానికి తెలియజెప్పాలని ఉద్దేశ్యంతో కమిటీ ఏర్పాటు చేసామని అందరి సహకార సమన్వయంతో ఎన్టీఆర్‌పై పలు పుస్తకాలు వెలువరిస్తున్నామన్నారు. ప్రత్యేకంగా అన్న ఎన్టీఆర్ యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని, ఎన్టీఆర్ పేరుని అజరామరం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

ఇదే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు 'బిజినెస్ రిఫార్మర్–2025' అవార్డు సందర్భంగా కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేస్తూ శభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రవాసాంధ్ర వ్యాపారవేత్తలు పీవీ రమణ మూర్తి, నల్లూరి శేషయ్య, రవి గుత్తా, శ్రీనివాసరావు నార్ల విజయవంతంగా నిర్వహించారు. ఎన్ఆర్ఐ టీడీపీ– యూఏఈ కార్యవర్గానికి చెందిన అధ్యక్షుడు విశ్వేశ్వరరావు మోతుకూరి, ఉపాధ్యక్షుడు నిరంజన్ కాచర్ల, ప్రధాన కార్యదర్శి వాసు పొడిపిరెడ్డి, ట్రెజరర్ రాజా రవి, కిరణ్ కోడి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ హరి కల్లూరి, మీడియా కోఆర్డినేటర్ ప్రసాద్ దారపనేని, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు ఖాదర్ బాషా షేక్, సింగయ్య రామినేని, సురేంద్ర బెజవాడ, మధుసూధన్ కల్లూరి, మోహన్ మురళి, తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

## రాయచోటిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

## పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి(చైతన్యరథం): పట్టణంలో ఆదివారం సాయంత్రం రాముడన్న వీరాభిమాని, టీడీపీ రాజంపేట పార్లమెంట్ క్రిస్టియన్ జనరల్ సెక్రటరీ మల్లూరు సుభాకర్ (టోని) నివాసంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ముఖ్యనాయకులు పాల్గొన్నా రు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి మంత్రి మండిపల్లిని ఆశీర్వ దించారు. క్రైస్తవ సమాజ ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వ సందేశాలు ఇచ్చారు. ఈ వేడుకలు సామాజిక సమరసతకు ప్రతీకగా నిలిచా యి. ఈ సందర్భంగా మంత్రి క్రిస్టియన్ సోదరులకు ముందస్తు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మండిపల్లి రాహుల్‌రెడ్డి, గాజుల ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్‌వలి, అర్చన విద్యాసంస్థల చైర్మన్ మదనమోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, డీలర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఉపాధ్యాయులకు సముచిత గౌరవం

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి (చైతన్యరథం): కూటమి పాలనలో ఉపాధ్యాయులకు తగిన గౌరవం దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి డైట్ కళాశాలలో ఆదివారం నోబెల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో రాబోయే రోజులలో ఉపాధ్యాయులకు అన్ని విధాల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో మంచి జరుగుతుందన్నారు. మరిన్ని సంస్కరణలు తీసుకొచ్చి వారికి తగిన గౌరవాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఏ కమిటీ సభ్యులు, జిల్లావ్యాప్తంగా పలువురు ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన మంత్రికి జిల్లా ఎన్‌టీఏ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు...

# మాచర్లలో ప్రగతి పరుగులు

**- 24న రూ.26 కోట్లతో అభివృ్ధ ఏ ను తు ్రపార ంబోత్స్వాల ,శంక స్థాపనలు**



మాచర్ల (చైతన్యరథం): ఈ నెల 24న మాచర్ల నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో పెద్దఎత్తున పలు అభివృద్ధి కార్యక్రమాలు పట్టలెక్కనున్నాయని స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. దాదాపు రూ.26.48 కోట్ల నిధులతో నిర్మాణాలకు పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి తాను కూడా పాల్గొంటానన్నారు.

రెంటచింతల మండల కేంద్రంలో రూ. 4 .23 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న గిరిజన సంక్షేమ పాఠశాల నిర్మాణ పనులకు, మాచర్ల పట్టణ పరిధిలో పీడబ్ల్యూడీ కాలనీలో రూ. 1.80 కోట్లతో గిరిజన సంక్షేమ బాలిక వసతి గృహ నిర్మాణ పనులకు, మాచర్ల మున్సిపల్ పరిధిలో రూ.7.45 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, టిడ్కో ఇళ్ల వద్ద రూ. 2.80 కోట్లతో నిర్మిస్తున్న ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, కొత్తపల్లి జంక్షన్ వద్ద రూ. 5 కోట్లతో ర్మిస్తున్న కొత్తపల్లి -విజయపూరిసౌత్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, అలానే మాచర్ల మండలం పరిధిలో 7వ మైల్ వద్దనున్న గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించి, శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. అలానే విజయపూరిసౌత్‌లో రూ. 5 కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, బీటీ రోడ్లను ప్రారంభిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు.

# సేవలకు సముచిత గుర్తింపు

**- గద్దె అనురాధకు నందమూరి రామకృష్ణ శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ (ఎన్టీఆర్ జిల్లా) అధ్యక్షురాలిగా నియమితులైన గద్దె అనురాధకు దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ హృదయపూర్వక



శుభాకాంక్షలు తెలిపారు. గద్దె అనురాధ, ఆమె భర్త, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కష్ట కాలంలో పార్టీకి, పార్టీ అధినేతకు ఎంతగానో అండగా నిలిచారన్నారు. పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అందించిన సేవలకు గుర్తింపుగా అనురాధకు ఈ పదవి దక్కిందన్నారు. వారి శ్రేయోభిలాషిగా శుభాభినందనలు తెలుపుతున్నానన్నారు. ఆమెను ఈ పదవిలో నియమించిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు, పార్టీ పెద్దలకు రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# ‘ఏపీ గ్రోత్ ఇంజిన్’గా ఉత్తరాంధ్ర

**- ‘ప్రజలతో ప్రజాప్రతినిధులు’ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డా. వేపాడ చిరంజీవిరావు**



విజయనగరం (చైతన్యరథం): ఉత్తరాంధ్రపై ఉన్న వెనుకబాటుతనం అనే ముద్రను చెరిపివేసి, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి, ఉపాధి, ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని శాసనమండలి ప్రభుత్వ విప్ డా. వేపాడ చిరంజీవిరావు అన్నారు. ‘పూలే – అంబేద్కర్ అభ్యుదయ వేదిక’ ఆధ్వర్యంలో విజయనగరంలో ఆదివారం జరిగిన “ప్రజలతో ప్రజాప్రతినిధులు” కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మలతో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ ఆశయాలే కూటమి ప్రభుత్వానికి దిక్సూచి అని, సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ అందించడం లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. విశాఖ తీరంలో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ ద్వారా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాల్లో లక్షలాది ఉద్యోగ అవకాశాలు వస్తాయని, మన యువత ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లే అవసరం ఉండదని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ విమానాశ్రయం మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర ఆర్థిక వ్యవస్థను పరుగులు తీయించే గ్రోత్ ఇంజిన్ అని.. దీనివల్ల లాజిస్టిక్స్, టూరిజం రంగాలు అభివృద్ధి చెంది ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ఊతం వస్తుందని చెప్పారు. విశాఖ-విజయనగరం మధ్య ఎకనమిక్ రీజియన్ ద్వారా వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు. రానున్న రోజుల్లో విద్య, వైద్య, రవాణా పరంగా మౌలిక వసతులు గణనీయంగా మెరుగుపడడంతో పాటు ఉపాధి అవకాశాలు విశేషంగా పెరుగుతాయని చెప్పారు. విద్యార్థులకు గ్లోబల్ స్కిల్స్ అందించడంలో అధ్యాపకులు, సామాజిక న్యాయం కాపాడడంలో న్యాయవాదులు, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

# తిరుమల కొండలకు మరో మణిహారం

- **శేషాచలం అడవులకు దివ్య ఔషధ వనం**
- **రూ.4.25 కోట్లతో ఏర్పాటుకు టీటీడీ ఆమోదం**

తిరుపతి(చైతన్యరథం): కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల కొండలకు మరో మణిహారం చేర నుంది. భారతీయ సాంప్రదాయ వైద్యానికి ప్రాణం పోసే ఔషధ మొక్కల సంరక్షణ లక్ష్యంగా తిరుమలలో టీటీడీ రూ.4.25 కోట్లతో దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అరుదైన, అంతరించిపోతున్న ఔషధ మొక్కలకు నిలయంగా ఉన్న శేషాచలం అడవులకు జీవనాడిగా దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేసేందుకు టీటీడీ సంకల్పించింది. ఔషధ మొక్కలను సంరక్షిస్తూ ప్రజలకు పరిచయం చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. తద్వారా పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ లక్ష్యాలకు దివ్య ఔషధ వనం తోడ్పడనుంది. దక్షిణ భారతదేశంలోనే ఈ తరహాలో రూపొంద నున్న ఈ ఔషధ వనం భక్తులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

### భక్తి-విజ్ఞానం-ప్రకృతి సమ్మేళనం

టీటీడీ ఏర్పాటు చేయనున్న దివ్య ఔషధ వనంలో దేహ చికిత్స వనం, సుగంధ వనం, పవిత్ర వనం, ప్రసాద వనం, పూజా ద్రవ్య వనం, జీవరాశి వనం, కల్పవృక్ష ధామం, ఔషధ కుండ్, ములికా వనం, ఎళీళీతు వనం, విశిష్టృక్ష వనం, ఔషధ మొక్కలు వంటి 13 రకాల ప్రత్యేక థీమ్ ఆధారిత విభాగాలు ఏర్పాటు చేయను న్నారు. ఇవి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించడమే కాకుండా ఔషధ విజ్ఞానం, ప్రకృతిపై అవగాహనను పెంపొందించ నున్నాయి.

### రూ.4.25 కోట్లతో 3.90 ఎకరాల్లో ఏర్పాటు

తిరుమలలోని జీఎన్సీ టోల్ గేట్‌కు సమీపంలో దిగువ, ఎగువ ఘాట్ రోడ్లకు మధ్యలో ఉన్న 3.90 ఎకరాల స్థలంలో ఈ దివ్య ఔషధ వనం అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. వచ్చే నెలలో పనులు ప్రారంభించి మొక్కలను పెంచి భక్తుల సందర్శనకు వీలుగా పార్కింగ్, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తిస్థాయిలో ఔషధ వనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. రూ.4.25 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టుకు టీటీడీ ఆమోదం తెలిపింది.

# పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం

**- ఐదేళ్లలోపు పిల్లలకు చుక్కలు వేయించాలి**

**- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**

కొండపి(చైతన్యరథం): ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజానికి కృషి చేద్దామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం పంచాయతీ కార్యాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మంత్రి జిల్లాలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. తల్లితండ్రులు బాధ్యత గా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి వారు భవిష్యత్తులో పోలియో వ్యాధి బారిన పడకుండా కాపాడుదామని పిలుపు నిచ్చారు. వైద్య ఆరోగ్య సిబ్బంది జిల్లాలో ప్రతి ఇంటికి వెళ్లి 5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి. జిల్లాలో 100 శాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# పోలియో రహిత సమాజానికి సహకరించాలి

## విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు పిలుపు



విజయనగరం, (చైతన్యరథం): ఆదివారం స్థానిక శాసనసభ్యుడు నడికుదుటి ఈశ్వర రావు గారితో కలిసి పోలియో దినం సందర్భంగా జెఆర్ పురం హెడ్ క్వార్టర్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ఎంపీ గారు ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు స్వయంగా వేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి చిన్నారుల జీవితం ఆదిలోనే అంధకారం కాకుండా ఐదేళ్ల వచ్చేవరకు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసే విధంగా గ్రామాల్లో ఉన్న పిల్లలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, పోలియో రహిత ప్రపంచం కోసం అందరూ భాగస్వామ్యం కావాలని, పోలియో నిర్మూలన కోసం ప్రభుత్వంతో పాటు సామాజిక సహకారం అవసరమని ప్రతి బిడ్డ, ప్రతి టీకా, ప్రతి చోట అనే థీమ్ పై అందరికీ అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకి సూచనలు ఇచ్చారు.



# రెండు చుక్కలతో జీవితాంతం రక్షణ

## స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

?నర్సీపట్నం, (చైతన్యరథం): భవిష్యత్ తరాల ఆరోగ్య రక్ష కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ వినియోగించుకోవాలని ఏపీ అసెంబ్లీ గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సీపట్నం ఎన్టీఆర్ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్పీకర్ గారు ప్రారంభించగా, వారి సతీమణి, కౌన్సిలర్ పద్మావతి చిన్నారులకు స్వయంగా చుక్కలు వేశారు. ?ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ: నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 28,467 మంది (5 ఏళ్ల లోపు) చిన్నారులకు చుక్కలు వేయడమే లక్ష్యమని తెలిపారు. పోలియో చుక్కలు వందశాతం సురక్షితమని, ఎటువంటి అపోహలు లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు.?పనులు ఉన్నా అశ్రద్ధ చేయకుండా, "రెండు చుక్కలు – జీవితాంతం రక్షణ" అని గుర్తించి, దగ్గర్లోని కేంద్రాలకు వెళ్లి పిల్లలకు చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుమ్మలక్ష్మీపురంలో పల్స్ పోలియో

## కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



పార్వతీపురం, (చైతన్యరథం): గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని గ్రంథాలయం వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పలువురు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. అనంతరం మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి బిడ్డ ఆరోగ్యానికి ఎంతో కీలకమని, పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులతో మాట్లాడారు. పోలియో చుక్కల ఆవశ్యకతను వివరించి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదాన్ని గుర్తు చేస్తూ, పల్స్ పోలియో కార్యక్రమం కేవలం వైద్య కార్యక్రమమే కాకుండా దేశ భవిష్యత్తును కాపాడే ఒక సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.డి.ఓ కెవిఎస్ పద్మావతి, ఎంపీడీవో ఐ వి లక్ష్మి, వైద్యులు బుద్దేశ్వరరావు, అభిలాష్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, నాయకులు రామారావు, చిన్న, రాజేష్, జానకి, రామారావు, హితీష్ కుమార్, మన్మధ ,దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ శ్రేణులకు పునశ్చరణ తరగతులు

విజయనగరం, (చైతన్యరథం): విజయనగరం శాసనసభ్యురాలు గౌరవనీయులైన పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు గంట పోలినాయుడు ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామం పడాల పేటగ్రామంలో ప్రజల సమస్యలు, ప్రభుత్వం సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది.. మండల కమిటీ, యూనిట్ ఇన్చార్జులు ముఖ్య నాయకులు మండల ప్రధాన కార్యదర్శి పాసి అప్పలనాయుడు. ఎంపీటీసీ వేచలాపు శ్రీనివాసరావు, మజ్జి పైడిరాజు సువాడ శ్రీను నారాయణరావు పాల్గొన్నారు.





# ఘనంగా వల్లంపాటి తొమ్మిదో వర్ధంతి

## పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బోనెల



పార్వతీపురం, (చైతన్యరథం): పార్వతీపురానికి చెందిన వల్లపాటి స్వరూప్ కుమార్ 9వ వర్ధంతి సందర్భంగా పార్వతీపురం స్వర్గధామంలో పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పార్వతీపురం పట్టణ స్వర్గధామాన్ని గౌరీ శంకర్ తో కలిసి వల్లపాటి స్వరూప్ కుమార్ అన్ని విధాల అభివృద్ధి చేశారు. స్వర్గధామంలో రోడ్లు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో స్వరూప్ 9వ వర్ధంతిని పురస్కరించుకొని సంకా గౌరీశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొని పలువురు పేదలకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైశ్య ప్రముఖులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




ముమ్మిడివరంలో పల్స్‌పోలియో కార్యక్రమం

జోన్-2
కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమండ్రి, ఏలూరు
చైతన్యరథం

# ఘనంగా మంత్రి లోకేష్ సతీమణి బ్రాహ్మణి జన్మదిన వేడుక

## కేకు కోసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సుభాష్, కూటమి నాయకులు.



రామచంద్రపురం, డిసెంబర్ 21: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి జన్మదిన వేడుక రామచంద్రపురంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, విద్యార్థులు సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉండవెల్లి శివ, పలువురు కూటమి నాయకులు ఆధ్వర్యంలో కేకు కోసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నారా బ్రాహ్మణి మంచి ఆరోగ్యంతో, ఆనందంతో దీర్ఘాయుష్షుతో ఉండాలని, సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆమె చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు ఎంతోమందికి ప్రేరణగా నిలుస్తున్నాయని కొనియాడారు. మహిళా లోకం గర్వించే విధంగా వ్యాపార రంగంలో రాణిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, విద్యార్థులు ఎ రామచంద్రపురంలోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు జూనియర్ కళాశాలలో ఆదివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నిర్వహించిన మెగా స్టూడెంట్స్ గ్రీవెన్స్‌కు విశేష స్పందన లభించింది. విద్యార్థిని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు అర్జీలు రూపంలో విన్నవించారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్, ఆర్టీసీ డిఎం, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శేషు, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధి భవన్ డైరెక్టర్ రామ్ కుమార్, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆపదలో ఆపన్నహస్తం సీఎం సహాయనిధి

## చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు

మండపేట, (చైతన్యరథం): అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక ఆపన్న హస్తమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఇటీవల ప్రైవేట్ హాస్పటల్స్ నందు వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 13 మందికి రూ.10,12,311/-లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాగా సదరు చెక్కులను ఆదివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు చేతులమీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మండపేట పట్టణ అధ్యక్షులు మత్సా నాగబాబు, ఆయా వార్డు, గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం

## జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా బొడ్డు నియామకంపై హర్షం



రాజమహేంద్రవరం, (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బొడ్డు వెంకటరమణ చౌదరి గారిని నియమిస్తూ అధికారిక ప్రకటన వెలువడిన సందర్భంగా, ఈ రోజు పెదపూడి మండలం పెద్దాడ గ్రామంలో ఆయన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, పెద్దడ గ్రామంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత అన్న నందమూరి తారక రామారావు, స్వ్గయ బొడ్డు భాస్కరరామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తన తల్లి బొడ్డ ఉన్నోటివి పాటాతు దణ్ణం పెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నన్ను తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కి, అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, జిల్లాలో తెలుగుదేశంపార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని జై తెలుగుదేశం, జై చంద్రబాబు, జై లోకేష్, 'జై బొడ్డు'' నినాదాలతో ఉత్సాహంగా మద్దతు తెలిపారు. జిల్లా అధ్యక్షుడి నియామకంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నెలకొంది.



# ముమ్మిడివరంలో రజక ఆకాంక్ష సభ

ముమ్మిడివరం, (చైతన్యరథం): ఏపీ రజిక వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో రజిక ఆకాంక్ష సభ-4 డీఎల్ఎఫ్ ఫంక్షన్ హాల్ ముమ్మిడివరంలో సి సావిత్రి (చైర్మన్ ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్) అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గుంటూరు వెస్ట్ గళ్ళా మాధవి, మాజీ ఎమ్మెల్యే దువ్వారపు రామారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు శాసనమండలి మాజీ ఉప సభాపతి రెడ్డి సుబ్రహ్మణ్యం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ పి గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీఎంఎస్ అధ్యక్షులు పెచ్చేటి చంద్రమౌళి, కోనసీమ బిజెపి అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ మూర్తి ముమ్మిడివరం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ భాగ్యశ్రీ తాడి నరసింహారావు ముమ్మిడివరం మార్కెటింగ్ మాజీ చైర్మన్ దొరబాబు కాకినాడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో స్టూడెంట్స్ గ్రీవెన్స్ సూపర్ సక్సెస్

## పాల్గొన్న కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం, (చైతన్యరథం): రామచంద్రపురంలోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు జూనియర్ కళాశాలలో ఆదివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నిర్వహించిన మెగా స్టూడెంట్స్ గ్రీవెన్స్‌కు విశేష స్పందన లభించింది. విద్యార్థిని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు అర్జీలు రూపంలో విన్నవించారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్, ఆర్టీసీ డిఎం, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శేషు, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధి భవన్ డైరెక్టర్ రామ్ కుమార్, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ డైరెక్టర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రజక ఆకాంక్ష సభ -4 లో ముఖ్య అతిధులతో పాల్గొన్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఛైర్మెన్ శ్రీ పెచ్చెట్టి చంద్రమౌళి

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు సహకరించాలి

## పల్స్‌పోలియోలో పాల్గొన్న మంత్రి సవిత, గద్దె అనురాధ



విజయవాడ, (చైతన్యరథం): విజయవాడలోని ఈస్ట్ నియోజకవర్గం, ఏపీఐఐసీ కాలనీలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత పాల్గొని పసి పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి తల్లి-తండ్రి 5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఆరోగ్యవంతమైన భవిష్యత్ కోసం అందరూ సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, కుమ్మరి కార్పొరేషన్ ఛైర్మన్ పేరేపి ఈశ్వర్, అనంతపురం జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ వడ్డే వెంకట్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యం

## పల్స్‌పోలియోలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

పెడన, (చైతన్యరథం): బంటుమిల్లి మండలం బంటుమిల్లి బస్టాండ్ వద్ద, కృత్తివెన్ను మండలం చిన్న పంద్రకా గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పోలియో రహిత భారతదేశం లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పెడన శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. పల్స్ పోలియో శిబిరాలలో 5 సంవత్సరాలు వయసులోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, వైద్యసిబ్బంది గ్రామాలలో ఐదేళ్ల లోపు చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలియో చుక్కలు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా తెలిపారు. ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలనే సంకల్పంతో, ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తాం అని అన్నారు.

# పేదరికం లేని ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధికి సహకరించాలి




## ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపు

విజయవాడ, (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాను పేదరికం లేని జిల్లా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వంతోపాటు జిల్లాలోని ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో చాంబర్ ఆఫ్ రియాల్టర్స్ అండ్ బిల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అమరావతి విశిష్ట సేవా పురస్కారాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ముఖ్య అతిథులుగా విచ్చేసి వందమంది ప్రముఖులకు విశిష్ట సేవ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పీ 4 విధానం తీసుకొచ్చి పేదరికం లేని సమాజం నిర్మించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పి 4 కార్యక్రమం కింద పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ను ఆదర్శంగా తీసుకుని తను కేశినేని ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వందమంది మార్గదర్శకులు 1000 కుటుంబాలకు ఆదర్శంగా నిలబడటంతో పాటు వారిని దత్తత తీసుకొని వారి కుటుంబ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.. డ్వాక్రా సంఘాలలోని మహిళలను కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డిలో స్వయం ఉపాధి రంగంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పిస్తున్నట్లు వివరించారు. విశిష్ట సేవలు చేసిన ప్రతి ఒక్కరు ఒక్క కుటుంబాన్ని దత్తత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విజయవాడలో కొండలన్నీ పచ్చదనంతో వుండటానికి కారణం మాజీ మేయర్ జంధ్యాల శంకర్ ఆనాడు కొండలపై విత్తనాలు చల్లించడమని గుర్తు చేశారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ గతలో ఉన్న ప్రముఖులందరూ విద్యాభివృద్ధికి ఎన్నో కోట్ల రూపాయలను దానం చేశారని తెలిపారు. కొంతమంది గ్రామాలను దత్తత తీసుకొని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అత్తలూరి నాగమల్లేశ్వరరావు అధ్యక్షుడు సారేపల్లి శరత్, మాజీ మేయర్ జంధ్యాల శంకర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బొప్పన భవ కుమార్, త్రిశూల్ బసవేశ్వర రావు, డాక్టర్ సంకె విశ్వనాథ్, ఎంసీదాస్, యాంకర్ ఉదయభాను, ఎలక్ట్రానిక్ రామకృష్ణ, జీవి రామారావు, సినీ నటుడు ప్రసన్న పాల్గొన్నారు

# గాడిలంకలో పల్స్‌పోలియో

అమలాపురం, (చైతన్యరథం): గాడిలంక గ్రామంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ కోనసీమ, టీడీపీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, పాల్గొని ప్రారంభించారు. పల్స్ పోలియో కార్యక్రమ ప్రారంభ అనంతరం గుత్తుల సాయి మాట్లాడుతూ పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో... భాగంగా ప్రభుత్వం వారు 0 నుంచి 5 ఏళ్ల వయసు గల పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వస్తున్నారు అని తెలియజేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం వారు పజల ఆరోగ్య పరిరక్షణ కొరకు అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నారు కావున ప్రజలు అందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాడిలంక గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి మునీంద్ర రావు గాడిలంక టీడీపీ గ్రామ కమిటీ చైర్మన్ మహాదేవ లక్ష్మీనారాయణ నారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఇంటింటికీ సంక్షేమం, అన్ని వర్గాలకూ సమన్యాయం

## దళితవాడలో పర్యటించిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కోవూరు, (చైతన్యరథం): గత ఐదారేళ్లుగా నిరుపయోగంగా ఉన్న దళితుల ఇళ్ల స్థలాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలం దామరమడుగు గ్రామంలోని అరుంధతివాడలో దళితవాడలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పర్యటించారు. అరుంధతివాడలోని మాతమ్మ ఆలయంలో పూజలు ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అరుంధతి వాడ సమీపంలో 2014 లో అప్పటి టిడిపి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసినా స్థలాన్ని అభివృద్ధి చేయకుండా గత వైసిపి పాలనలో దళితులు నిరాదరణకు గురయ్యారన్నారు. బుచ్చిరెడ్డి పాళెం మండల టీడీపీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ దళితులకు జరిగిన అన్యాయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తేవడంతో తక్షణమే స్పందించిన ప్రశాంతమ్మ నివాస యోగ్యంగా లేని దళితుల ఇళ్ల స్థలంలో సొంత నిధులతో మట్టి తోలించి అధికారులతో మాట్లాడి 18 మందికి పట్టాలు ఇప్పించారు. ఏళ్ళ తరబడి న్యాయం జరగక ఎవరికి చెప్పుకోవాలో తెలియక బాధలు పడుతున్న అరుంధతీవాడ ప్రజలు ప్రత్యేక చొరవ తీసుకొని న్యాయం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పేదలకు పక్కా ఇళ్ళు, ఇళ్ల పట్టాల



పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని ముఖ్యమంత్రి గృహ నిర్మాణ శాఖా మంత్రి దృష్టికి తెచ్చానన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్ది అర్హులైన ప్రతి ఒక్కరికీ నివాస స్థలాల మంజూరుకు కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 18 నెలల వ్యవధిలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయినా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మత్స్యకార సేవలో, స్త్రీ శక్తి, దీపం . 2 తదితర సంక్షేమ పథకాలు అమలు చేసి సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన విషయాన్ని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 18 నెలల కాలంలో దామరమడుగు గ్రామంలో 24 లక్షల 30 వేలతో నిర్మించిన డ్రైన్లు, 32 లక్షలతో విలేజ్ హెల్త్ సెంటర్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 4 లక్షల ఎంపి లాడ్స్ తో ముస్లిం స్మశాన వాటిక నిర్మాణం, 8 లక్షల జల్ జీవన్ నిధులతో ఇంటింటికీ కుళాయి సౌకర్యం, 25 లక్షల 15 వ ఆర్థిక సంఘ నిధులతో అభివృద్ధి పనులు ఒక్క దామరమడుగు గ్రామంలో 1 కోటి 50 లక్షల 81 వేలు వెచ్చించి చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియ చేసారు. కేవలం ప్రభుత్వ నిధులే కాకుండా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగునీటి కాలువలలో పూడిక తీత, స్కూల్ కెళ్లే గిరిజన విద్యార్థులకు నిరంతర ఆటో సౌకర్యం, మసీదులకు వాటర్ కూలర్లు, రంజాన్ తోఫా తదితర సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రజలతో మమేకమై ప్రజా సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బుచ్చిరెడ్డి పాళెం మండల అధ్యక్షుడు బెజవాడ జగదీష్, బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, స్థానిక శివాలయం ఛైర్మెన్ పూండ్ల శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, ఎస్సి సెల్ కార్యదర్శి పీతల వెంకటరమణ, రైతు నాయకులు మధురెడ్డి, యువజన నాయకులు వెంకటేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ వైఎస్సార్సీపీ

## కార్పొరేట్లను వైసీపీ నేతలు బెదిరించి భయపెట్టే ప్రయత్నం చేశారు, పురపాలక మంత్రి డాక్టర్ నారాయణ మండిపాటు




నెల్లూరు, (చైతన్యరథం): వైఎస్సార్సీపీ దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ అని.. టీడీపీలోకి వచ్చిన కార్పొరేటర్లను తీసుకెళ్లి తాడేపల్లిలో కండువాలు వేయించిన ఘనత ఆ పార్టీకే దక్కుతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. కార్పొరేషన్ లో బలం లేకపోయినా వైఎస్సార్ సీపీకి గిల్లికజ్జాలకు దిగిందన్నారు.. మా బలం ఎంతో చూడమని రెచ్చగొట్టారని.. మాకు 41 మంది కార్పొరేటర్ల సంపూర్ణ మద్దతు ఉందన్నారు. కార్పొరేటర్లను వైఎస్సార్సీపి నేతలు బెదిరించి భయపెట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు.. వాళ్ళ కవ్వింపు ధరణితో మా నాయకులు జాగ్రత్త పడ్డారన్నారు... క్యాంపులు పెట్టాల్సిన అవసరం మాకు లేదన్నారు . వైఎస్సార్ సీపీ తీరు మారకుంటే భవిష్యత్తులో 11 సీట్లు కూడా రావని మంత్రి నారాయణ తెలిపారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు..నెల్లూరు నగరంలో పలు డివిజన్లలో మంత్రి పర్యటించారు. అనంతరం 16వ డివిజన్ ఆదిత్య నగర్ వాటర్ ట్యాంక్ దగ్గర,15వ డివిజన్ చిన్న మసీదు సెంటర్ వద్ద,8వ డివిజన్ రెబల పార్క్ వద్ద..6వ డివిజన్ పప్పుల విధి వాటర్ ట్యాంక్ దగ్గర,5వ డివిజన్ అహ్మద్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద,5వ డివిజన్ వైకుంఠ పురం అంగన్ వాడి స్కూల్ వద్ద ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్ లను మంత్రి ప్రారంభించారు..ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడరు.. నెల్లూరులో ఇప్పటికే 15 ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్ ను పూర్తి చేసి ప్రజలకు సురక్షిత మంచినీళ్లు అందిస్తున్నామని మరో ఆరు వాటర్ ప్లాంట్ ను ప్రారంభించామన్నారు.. మరో నాలుగు సుజల వాటర్ ప్లాంట్లు కూడా సిద్ధంగా ఉన్నాయని మరో 10 అండర్ ప్రాసెస్‌లో ఉన్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వం మంచినీటి పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేపిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, పబ్లిక్ హెల్త్ , ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు .



# పోలియో రహిత సమాజం కోసం కృషి

## కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పిలుపు

కావలి, (చైతన్యరథం): పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం కావలి ముసునూరు 15వ వార్డు జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని కావలి ఆర్డిఓ వంశీకృష్ణ,వైద్య అధికారులు, వార్డు నాయకులతో కలిసి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐదు సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలియో వంటి వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, వార్డు నాయకులు తదితరులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



తూర్పు నాయుడుపాలెం, (చైతన్యరథం): ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజానికి కృషి చేద్దామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం పంచాయితీ కార్యాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మంత్రి జిల్లాలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి.

తల్లి తండ్రులు బాధ్యతగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి వారు భవిష్యత్తులో పోలియో వ్యాధి భారిన పడకుండా కాపాడుదాం. వైద్య ఆరోగ్య సిబ్బంది జిల్లాలో ప్రతి ఇంటికి వెళ్లి 5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలనాన్నరు. జిల్లాలో వందశాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులను మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు.

# బిడ్డకు రక్షణ కవచం పోలియో చుక్కలు

కోవూరు, (చైతన్యరథం): పోలియో సోకితే పిల్లలు జీవితాంతం అంగవైకల్యానికి గురయ్యే ప్రమాదం ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హెచ్చరించారు. పోలియో దినోత్సవం సందర్భంగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం మండలం దామరమడుగు గ్రామంలో ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా రెండు పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయన్నారు. ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా బిడ్డలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. మీ మీ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంతో పాటు ఇరుగు పొరుగున ఉన్న ఐదేళ్లలోపు పిల్లలందరూ పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని సూచించారు. మళ్ళీ వేయిద్దాంలే .. గతంలో వేయించాం కదా.నిర్లక్ష్యం చిన్నారుల పాలిట శాపం కాకూడదన్నారు. రెండు పోలియో చుక్కలతో వైకల్యానికి శాశ్వత చెక్ పెట్టాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు పిలుపునిచ్చారు.



# అగ్నిప్రమాద బాధితులకు అండగా టీడీపీ ఎమ్మెల్యే

## కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం.. ఇల్లు కట్టించి ఇస్తానని భరోసా.. బాధితులకు, బంధువులు, నాయకులు, అండగా ఉండాలని కాకర్ల పిలుపు

వింజమూరు, (చైతన్యరథం): ఇల్లు కాలిపోయి నిరాశ్రయులుగా మిగిలిపోయిన బాధితులకు ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ కొండంత అండనిచ్చారు. వింజమూరు మండలం నల్లగొండ్ల ఎస్టి కాలనీకి చెందిన పోలయ్య ఇల్లు శనివారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదివారం సాయంత్రం వారి నివాసం వద్దకు వెళ్లి బాధితులతో మాట్లాడి వారిని పరామర్శించారు. జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని టిడిపి పార్టీ నాయకులు నేను అందరం అండగా ఉంటామని భరోసా కల్పించారు. శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా తక్షణ ఆర్థిక సహాయంగా 25 వేల రూపాయలను అందజేశారు.



అదేవిధంగా వారికి ప్రభుత్వం ద్వారా రెండు కాలనీలను మంజూరు చేయించి ఇంటిని నిర్మించి ఇస్తామని తెలిపారు. అత్యవసరంగా ఉండేందుకు తాత్కాలిక ఇంటిని ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. అదేవిధంగా కాలనీలో పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, స్థానిక నాయకులు, అనిపి రెడ్డి తిరుపాలు రెడ్డి, మాజీ సర్పంచ్ పెంచల రెడ్డి, బి సుబ్రహ్మణ్యం, ఓబులరెడ్డి, మురళి, అశోక్, శ్రీనివాసులు రెడ్డి, వెంగళరావు, గూడా నవీన్, సుబ్బరాయుడు, దనిరెడ్డి సురేష్ తదితరులు ఉన్నారు.



# చిరస్మరణీయుడు సీపీ బ్రౌన్

## గ్రంథాలయాన్ని సందర్శించిన స్వర్ణభారత్ ట్రస్ట్ చైర్మన్ దీపా వెంకట్

కడప, (చైతన్యరథం): సీపీ బ్రౌన్ గ్రంథాలయాన్ని మొదటిసారిగా సందర్శించడం చాలా సంతోషంగా ఉందని స్వర్ణ భారత్‌ట్రస్టు చైర్మన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె దీపా వెంకట్ అన్నారు. ఎర్రగుంట్ల వద్ద ఇటీవల లభించిన తొలి తెలుగు శిలా శాసనాన్ని ఆమె ఆదివారం సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో ఆవిష్కరించారు. అనంతరం గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీలించారు. పురాతనమైన పుస్తకాలతోపాటు తాళపత్ర గ్రంథాలను భద్రపరచడం సంతోషంగా ఉందన్నారు. గతంలో తన తండ్రి సందర్శించిన గ్రంథాలయానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి గ్రంథాలయాలను ప్రోత్సహించాలని ఆమె కోరారు.



# కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ అండ

## మృతుల ఇళ్లకు వెళ్ళి పరామర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, (చైతన్యరథం): వివిధ కారణాలతో మరణించిన తెదేపా కుటుంబ సభ్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నివాళులర్పించారు. రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలకేంద్రంలో గత వారంలో గుండెపోటుతో మరణించిన వజ్జల శివప్రసాద్ కుటుంబ సభ్యులను అనారోగ్యంతో మరణించిన సీనియర్ తెదేపా నాయకుడు ఆవుల ముత్యాలప్ప కుటుంబ సభ్యులను, విద్యుత్ షాక్‌తో మరణించిన యువకుడు బిళ్లే వరుణ కుమార్ కుటుంబ సభ్యులను, స్థానిక మండల, గ్రామ నాయకులతో కలిసి పురామర్శించి మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలతో నివాళు లర్పించి ఆ కుటుంబాలకు అండగా ఉంటామని రాప్తాడు శాసన సభ్యురాలు శ్రీమతి పరిటాల సునీత భరోసానిచ్చారు.

# పోలియో రహిత సమాజాన్ని సాధించాలి

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పిలుపు



పెనమలూరు, (చైతన్యరథం): పెనమలూరు నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ పోరంకి ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ల బృందం ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, ఆశీర్వదించారు. పోలియో వ్యాధి భారినపడి వికలాంగులుగా జీవిస్తున్న ప్రజలను అక్కడక్కడ చూస్తూ ఉంటామని,కుటుంబ పోషణకు చాలా బాధలు పడుతున్నారని ,ప్రభుత్వం వారికి వికలాంగ పింఛను 6000 ఇచ్చి భరోసా కల్పిస్తుందని,గతంలో దేశ వ్యాప్తంగా ఉన్న పోలియో వ్యాధినిలిభారతదేశ వ్యాప్తంగా లినియంత్రించగలిగామని,మరలా పుట్టే శిశువులకు,5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కల వేయించడం ద్వారా పోలియో నియంత్రణ సాధ్యమవుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ వ్యాప్తంగా ఈ రోజు లిపోలియో చుక్కలు గ్రామగ్రామాన ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రతి ఒక్కరు సదవకాశాన్ని వినియోగించుకుని,పోలియో రహిత సమాజాన్ని సాధించేలా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో పల్స్‌పోలియో

నెల్లూరు, (చైతన్యరథం): పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు,47వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో,47వ డివిజన్‌లో 15 కేంద్రాల్లో పల్స్ పోలియో బూతులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంసీఓ తిరుపతయ్య పర్యవేక్షణలో,డాక్టర్ జునేడ్, సచివాలయ హెల్త్ సెక్రటరీలు,సిబ్బంది రమ్యలత, చాముండేశ్వరి సహకారంతో ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్,నెల్లూరు సిటీ మైనార్టీ నాయకులు షేక్ మహా భాష,నీలకంఠ మునికృష్ణ,మహిళా నాయకురాలు సారిక, సురేందర్ సింగ్, ఆశ వర్కర్ సుభన, రవి సింగ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# పాతపట్నం టీడీపీలోకి మూడు వేలకుటుంబాలు

పాతపట్నం, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం పాలన, నాయకత్వం పై నమ్మకంతో వైకాపా నుండి టిడిపికి భారీ చేరికలు... అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సర్పంచ్), అంగూరు మాధవరావు (రిటైర్డ్ టీచర్) సుమారుగా 500 కుటుంబాలు చేరారు. బూరగాం నుంచి సర్పంచ్ బిజలి పొల్లయి, ప్రహ్లాద్ పొల్లయి కేదర్ నాయకులు, తిడ్డిమి నుంచి కొప్పల గీత, వైస్ సర్పంచ్ తంప లక్ష్మి, వార్డు సభ్యుడు కొప్పల ప్రకాశరావు, కాగువాడ నుంచి సర్పంచ్ నల్లి జగదీశ్వర రావు, వార్డు సభ్యులు అమర అప్పన్న, తాలాడ పాపన్న, కొమ్మాది బరోడో, పద్మ, బోను సుధ సుమారుగా 300 కుటుంబాలు టీడీపీలో చేరారు.

### హిరమండలం మండలం

కొమనాపల్లి గ్రామం నుంచి సర్పంచ్ శ్రీమతి పల్లి శారద, సర్పంచ్ ప్రతినిధి పల్లి గోవిందరావు, ఉప సర్పంచ్ శ్రీమతి అంబటి లక్ష్మి, వార్డు సభ్యులు పంగ జగ్గా రావు, మంత్రి కృష్ణారావు, పొట్నూరు చిరంజీవి, ముద్దు పుష్పా, అంబటి శ్రీనివాసరావు, పంగ లక్ష్మణరావు, తొక్క పుష్పా, విద్యా కమిటీ చైర్మన్ సూరపు జ్యోతి, నీటి సంఘ నాయకులు బండి రామరావు, పల్లి వెంకటరావు సుమారుగా 300 కుటుంబాలు చేరారు.లోకొండ నుంచి సర్పంచ్‌వబ్బంగి లక్ష్మి, వార్డు సభ్యులు పెద్దింటి పోలయ్య, బిడ్డికి బుచ్చయ్య 300 కుటుంబాలు,రుగడ నుంచి మాజీ సర్పంచ్ చెంచల రామకృష్ణారావు, వార్డు సభ్యులు పంగ రాము, పంగ లక్ష్మినారాయణ, నాయకుడు కొర్లాయి సంజీవరావు మరియు 300 కుటుంబాలు,చవితి సీది నుంచి మాజీ సర్పంచ్ మిర్యాబిల్లి భగవాన్ దాస్, వార్డు సభ్యులు బూర్ల బుజ్జి, టంకాల తాతారావు, బూర్గె అప్పలనాయుడు, శ్రీ సైలాడ గంగాధర్ 300 కుటుంబాలు, కాలనీ నుంచి సర్పంచ్ యందవ విజయమ్మ, సర్పంచ్ ప్రతినిధి యందవ ప్రసాదరావు, ఉప సర్పంచ్ పిసిని వెంకటరమణ, వార్డు సభ్యుడు ఉష్ణోపు అప్పన్న, నాయకులు చాకలి సుందరరావు, పుట్ట నవీన్, నెయ్యల దిలీప్ 150 కుటుంబాలు టీడీపీలో చేరారు.




### మెళియాపుట్టి మండలం

శిరియాఖండి నుంచి సర్పంచ్ తడల రామ రాజు 50 కుటుంబాలు, బాణాపురం నుంచి ఉప సర్పంచ్ నిక్కల బబురావు, వార్డు సభ్యులు అగ్గాల సునీల్ కుమార్, కామేశ్వరరావు 50 కుటుంబాలు, వసుంధర నుంచి ఉప సర్పంచ్ మురళి ప్రధానే 75 కుటుంబాలు,రామచంద్రాపురం నుంచి జడ్పీటీసీ గూడ ఎండయ్యా 100 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పాలన అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.



## 'జీ రామ్ జీ' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ: మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో కేంద్రం తీసుకు వచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గతంలో 100 రోజులు పనిదినాలు కల్పించిన ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో 125 రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి పనిదినాలు కల్పించే లక్ష్యంతో కేంద్రం 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును తెచ్చింది. ఇటీవల ముగిసిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును పార్లమెంటు ముందుకు కేంద్రం తీసుకువచ్చింది. సమావేశాల చివరిరోజు లోక్‌సభలో 8 గంటల చర్చ అనంతరం బిల్లుకు ఆమోదం లభించింది. వెంటనే రాజ్యసభకు పంపి 4 గంటల చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపారు. చర్చకు తగిన సమయం ఇవ్వలేదంటూ విపక్షాలు రాజ్యసభలో వాకౌట్ చేశాయి. ఉభయసభలు ఆమోదించిన ఈ బిల్లును రాష్ట్రపతి ఆదివారం ఆమోదించడంతో బిల్లు చట్టంగా మారింది.

## 'కౌశల్ వికాస్'లో అక్రమాల పర్వం

- ఒకే ఫొటోతో లక్షల మంది నమోదు
- 11111111111 నెంబరుతో ఖాతాలు
- శిక్షణ ఇవ్వకుండానే సర్టిఫికెట్ల జారీ

PMKVY
प्रधानमंत्री कौशल विकास योजना

న్యూఢిల్లీ: చదువుకున్న యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధిలో వారు నిలదొక్కుకునేలా చేయాలన్న లక్ష్యంతో కేంద్రం తీసుకువచ్చిన 'ప్రధాన మంత్రి కౌశల్ వికాస్' పథకంలో భారీ అక్రమాలు జరిగినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) అధికారులు గుర్తించారు. 2015-22 మధ్య మూడు దశల్లో నిర్వహించిన శిక్షణకు సంబంధించి బీహార్, ఉత్తరప్రదేశ్(యూపీ)లలో ఈ అక్రమాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. 11111111111 నెంబరుతో బ్యాంకు ఖాతాలు సృష్టించడంతో పాటు ఒకే ఫొటోతో లక్షల మంది ఈ పథకం కింద నమోదు కావడం, శిక్షణ కేంద్రాలను మూసివేయడం వంటివాటిని గుర్తించి ట్టు పేర్కొన్నారు. ఎలాంటి 'మెరిట్' లేకుండానే.. సంస్థలు లక్షలాది మందికి 'బెస్ట్ ఇన్ క్లాస్' పేరుతో నైపుణ్య సర్టిఫికెట్లు జారీ చేసినట్టు గుర్తించారు. దీనికి సంబంధించిన ఆడిట్ నివేదిక గత గురువారం లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. కౌశల్ వికాస్ యోజన కింద 2015-22 మధ్య మూడు దశల్లో నిర్వహించిన కార్యక్రమంలో 1.32 కోట్ల మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేందుకు రూ. 14,450 కోట్లను కేంద్రం కేటాయించింది. మొత్తం మూడు దశల్లో 1.1కోట్ల మంది అభ్యర్థులు శిక్షణ సర్టిఫికెట్లు పొందారు. అయితే.. వీరి బ్యాంకు అకౌంట్లను పరిశీలించగా.. 90,66,264 మంది అభ్యర్థుల ఖాతా నంబర్లు సున్నాగా పేర్కొనడం గమనార్హం. అదేవిధంగా 5,24,537 మంది ఖాతాలకు సంబంధించి 12,122 మందికి ఒకే నంబరు, మరో 52,381 మందికి రిపీటెడ్ నెంబర్లు ఉన్నట్టు కాగ్ గుర్తించింది. 4,72,156 మంది అభ్యర్థుల ఖాతాలకు 11111111111 నెంబరు ఉన్నట్లు కాగ్ తెలిపింది. కాగా, 24.53 లక్షల మంది సర్టిఫైడ్ అభ్యర్థులకు డీబీటీ ద్వారా నిధులు మంజూరు అయ్యాయని, కానీ, వీరిలో 17.69 లక్షల మంది అభ్యర్థులు మాత్రమే శిక్షణను పొందారని తెలిపింది.

# రైల్వే ఛార్జీల పెంపు..26 నుంచి అమలు

పేద, మధ్య తరగతి ప్రజల పుష్పక విమానం ఏది అంటే రైలు అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దేశ వ్యాప్తంగా ఉన్న ఎక్కువ శాతం మంది ప్రజలు దూర ప్రాంత ప్రయాణానికి రైలు మీదే ఆధారపడుతున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించే అవకాశం రైలు ద్వారానే సాధ్యపడుతోంది. అయితే, రైల్వే శాఖ తాజాగా తీసుకున్న నిర్ణయంతో రైలు ప్రయాణీకులపై ఆర్థిక భారం పడనుంది. టికెట్ ధరలు పెంచుతూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 26వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. జనరల్ క్లాస్ టికెట్ ధరల్లో 215 కిలోమీటర్ల వరకు ఎలాంటి మార్పు ఉండదు. 215 కిలోమీటర్లకు మించి ఉంటే ప్రతీ కిలోమీటర్‌పై ఒక పైసా ధర పెరుగుతుంది. నాన్ ఏసీ కోచులకు ప్రతీ కిలో మీటర్‌కు 2 పైసాలు పెరిగింది. ఏసీ కోచుల్లో ప్రయాణంపై కూడా కిలోమీటర్‌కు రెండు పైసాలు పెరిగింది. ఒక వేళ



మీరు 500 కిలోమీటర్లు ప్రయాణిస్తే ఇప్పుడున్న టికెట్ రేటుపై 10 రూపాయలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. రైల్వే శాఖ తీసుకున్న ఈ కొత్త నిర్ణయంతో ప్రతీ ఏటా అదనంగా రూ.600 కోట్ల ఆదాయం రానుంది. అయితే, రైల్వే శాఖ మ్యాన్ పవర్ కోసం ప్రతీ ఏటా పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేస్తోంది. 2024 - 2025 ఫైనాన్షియల్ ఇయర్‌లో ఏకంగా 2,63,000 కోట్లు ఖర్చు చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. మ్యాన్ పవర్ కాస్ట్ పెరిగిన కారణంగానే కార్గో లోడింగ్‌తో పాటు టికెట్ ధరలు పెంచాలని నిర్ణయం తీసుకుంది. కాగా, రైల్వే శాఖ గత జూలై నెలలో టికెట్ ధరలు పెంచింది. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సంబంధించి ఏసీ కోచ్‌లలో ప్రయాణానికి కిలో మీటర్‌కు ఒక పైసా చొప్పున పెంచింది. రైల్వే శాఖ తాజాగా తీసుకున్న నిర్ణయంతో ప్రయాణీకులపై అదనపు భారం పడనుంది. తరచుగా రైళ్లలో ప్రయాణించే వారికి ఇది ఒకరకంగా షాకింగ్ న్యూస్ అని చెప్పాలి.

# అధికారం కోసమే కాంగ్రెస్ ఆరాటం

- ఎస్ఐఆర్‌ను కాంగ్రెస్ అడ్డుకుంటోంది
- జాతి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది
- ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజం
- దిబ్రూగఢ్‌లో ఎరువుల కర్మాగారం ప్రారంభం

దిబ్రూగఢ్: విపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆ పార్టీ జాతి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని, బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వస్తున్న వలసదారులు అస్సాంలో స్థిరపడేందుకు సహకరిస్తోందని విమర్శించారు. అస్సాంలోని దిబ్రూగఢ్ జిల్లాలో రూ.10,601 కోట్లతో నిర్మించిన ఎరువుల తయారీ కర్మాగారాన్ని మోదీ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం అధికారాన్ని



చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతోనే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను కాంగ్రెస్ అడ్డుకుంటోందని ఆరోపించారు. బంగ్లాదేశ్ వలసదారులకు అస్సాంలో ఆశ్రయం కల్పించడం ద్వారా కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును పెంచుకోవాలనే ఉద్దేశంతో ఉందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజల గుర్తింపు, ఉనికి, ఆత్మగౌరవం గురించి కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం పట్టింపు లేదని మండిపడ్డారు. "ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అడ్డుకునేందుకు కాంగ్రెస్ అడుగడుగునా ప్రయత్నిస్తోంది. నేనం మంచి చేయాలనుకున్నా.. దానికి మోకాలడ్డుతోంది. ప్రజల గౌరవం, ఉనికిని కాపాడేందుకు భాజపా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల నుంచి అస్సాంను కచ్చితంగా రక్షించాల్సిన అవసరం ఉంది. అందుకు భాజపా ఓ రక్షణ కవచంలా నిలుస్తుంది" అని మోదీ తెలిపారు.

# సెక్యులర్ సాంగ్ పాడాలంటూ సింగర్‌కు వేధింపులు





- పశ్చిమబెంగాల్‌లో ఘటన
- లైవ్‌షోలో దాడికి యత్నం
- ఒకరి అరెస్ట్

కోల్‌కతా: ఒక పాఠశాలలో జరిగిన లైవ్ కన్సర్ట్‌లో బెంగాల్ సింగర్ లగ్నజిత చక్రవర్తిని సెక్యులర్ సాంగ్ పాడాలంటూ వేధించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈస్ట్ మిద్నాపూర్‌లోని భగవాన్‌పూర్‌లో ఉన్న ఒక ప్రైవేటు పాఠశాలలో లైవ్‌షో సమయంలో తనను మహబూబ్ మాలిక్ అనే వ్యక్తి వేధించి దాడి చేసేందుకు ప్రయత్నించాడంటూ చక్రవర్తి ఆరోపించారు. కాగా, స్కూలు ఓనర్‌గా ఉన్న మాలిక్ ఈ లైవ్ కన్సర్ట్ ప్రధాన ఆర్గనైజర్‌గా కూడా వ్యవహరించినట్టు పోలీసులు తెలిపారు. 'వసంతం వచ్చేసింది' అనే బెంగాలీ పాటతో పాపులర్ అయిన చక్రవర్తి ఆ పాటను పాడుతుండగా మాలిక్ స్టేజ్‌పైకి వచ్చి పెద్దగా అరుస్తూ దాడి చేసేందుకు ప్రయత్నించాడని తన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. భక్తి పాట కాకుండా సెక్యులర్ పాట పాడాలని తనపై ఒత్తిడి చేసినట్టు ఆమె వాపోయారు. ఈ ఘటనపై తాను ఫిర్యాదు చేసినప్పటికీ భగవాన్‌పూర్ పోలీసు స్టేషన్ ఇన్‌చార్జి ఆఫీసరు కేసు నమోదు చేసేందుకు నిరాకరించినట్టు తెలిపారు. అయితే ఆ తర్వాత పోలీసులు కేసు నమోదు చేసిన మాలిక్‌ను అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జిపై శాఖాపరమైన దర్యాప్తు ప్రారంభించామని, తగిన చర్యలు తీసుకుంటామని సీనియర్ పోలీసు అధికారి మిథున్ దేవ్ తెలిపారు. కాగా, మాలిక్‌పై చేసిన ఆరోపణలు నిరాధామని ఆయన సోదరుడు మసూద్ మాలిక్ తెలిపారు. స్టేజ్‌పై అదనపు సమయానికి అదనపు సొమ్మును ఆమె డిమాండ్ చేసిందని చెప్పారు. త్వరలో రానున్న ఒక సినిమాలోని మతపరమైన పాటను చక్రవర్తి పాడారని, స్కూలు ఫంక్షన్ కావడంతో ఒక సెక్యులర్ పాట పాడమని మాలిక్ కోరారని, దీంతో ఆమె తన ప్రదర్శన ఆపేసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారని తెలిపారు. అదనపు సొమ్ము ఇచ్చేందుకు నిరాకరించినందు వల్లే ఆమె ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. కాగా, మసూద్ మాలిక్ ఆరోపణలను కూడా చక్రవర్తి తోసిపుచ్చారు. పోలీసులపై తనకు నమ్మకం ఉందని, తనకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని చెప్పారు.

**బీజేపీ విమర్శ**

మరోవైపు, లగ్నిజత చక్రవర్తిపై దాడికి ప్రయత్నించడాన్ని బీజేపీ ఖండించింది. జిహాదీల గుప్పిట్లో పశ్చిమబెంగాల్ ఉందని, ఏ పాట పాడాలో.. ఏ పాట పాడకూ దదో కూడా వాళ్లే నిర్దేశిస్తారని, ఇది పూర్తిగా హిందూ వ్యతిరేక చర్య అని బీజేపీ నేత షాకుదేబ్ పాండ విమర్శించారు. ఫిర్యాదు చేయడానికి సింగర్ వెళితే పోలీసులు ఫిర్యాదు తీసుకోలేదని చెప్పారు. కాగా ఈ ఘటనపై టీఎంసీ వెంటనే స్పందించలేదు.





## మహారాష్ట్ర లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం

ముంబై: మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్, నగర పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. బీజేపీ సారథ్యంలోని మహాయుతి, విపక్ష మహావికాస్ అఘాడి ఈ ఎన్నికల్లో పోటీ పడగా, మహాయుతి కూటమి ముఖ్యంగా బీజేపీ తిరుగులేని అధిక్యత చాటుతోంది. మొత్తం 288 స్థానిక సంస్థలకు (246 మున్సిపల్ కౌన్సిళ్లు, 42 నగర పంచాయతీలు) రెండు దశలుగా డిసెంబర్ 2, డిసెంబర్ 20న పోలింగ్ జరుగగా, ఆదివారం ఉదయం 10 గంటలకు కౌంటింగ్ మొదలైంది. మధ్యాహ్నం 3 గంటల వరకూ వెలువడిన ఫలితాల సరళి ప్రకారం, మహాయుతి కూటమి 214 స్థానాల్లో గెలుపును ఖాయం చేసుకోగా, బీజేపీ 118 స్థానాల్లో ఆధిక్యత కొనసాగిస్తోంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 59 స్థానాల్లో, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 37 స్థానాల్లో లీడింగ్‌లో ఉన్నాయి. విపక్ష మహాకూటమి 49 స్థానాల్లో ఆధిక్యతలో ఉంది. కూటమిలోని కాంగ్రెస్ 32 స్థానాల్లో అధిక్యత సాగిస్తోంది. కాగా, ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే జనవరి 15న జరిగే బీఎంసీ సహా 29 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలపై ప్రభావం ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

చైతన్యరథం

# ఎప్‌స్టీన్ కుంభకోణం ఫైళ్లు మాయం



ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన పత్రాలను అమెరికా న్యాయశాఖ విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి దాదాపు 16 ఫైళ్లు మాయమయ్యాయి. అమెరికా న్యాయశాఖ వెబ్‌పేజీ నుంచి అదృశ్యమైన ఈ ఫైళ్లలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫొటో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. ఎప్‌స్టీన్‌కు చెందిన పలు పత్రాలను అమెరికా న్యాయ శాఖ శుక్రవారం (అమెరికా కాలమానం ప్రకారం) విడుదల చేసింది. అందులో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, పాప్ స్టార్ మైఖేల్ జాక్సన్ వంటి ప్రముఖుల ఫొటోలు ఉన్నాయి. ఇవి విడుదల చేసిన కొన్ని గంటల్లోనే.. కొన్ని ఫైళ్లు మాయం కావడం చర్చనీయాంశంగా మారింది. మాయమైన 468 నంబరు కలిగిన ఫైళ్లలో ట్రంప్‌తో పాటు మెలానియా, ఎప్స్టీన్, ఆయన సన్నిహితురాలు గీస్లైన్ మాక్స్వెల్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు బాధితుల నుంచి ఎఫ్బీఐ తీసుకున్న వాంగ్మూలాలు, అంతర్గత న్యాయశాఖకు మెమోలు వంటి కేసుకు సంబంధించిన సున్నితమైన అంశాలు ఉన్నట్లు సమాచారం. వీటిని ఉద్దేశపూర్వకంగానే తొలగించారా? అనుకోకుండా జరిగిందా? అనే విషయాన్ని న్యాయశాఖ స్పష్టం చేయలేదు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. అదృశ్యమైన ఫైళ్ల గురించి నెట్టింట చర్చ మొదలైంది. హౌస్ ఓవర్సైట్ కమిటీలోని డెమోక్రాట్లు ఈ విషయంపై తీవ్రంగా మండిపడ్డారు. అటార్నీ జనరల్ పామ్ బోందీ పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఇంకేం కప్పిపుచ్చాలనుకుంటున్నారు? అమెరికన్ ప్రజలకు, మాకు పారదర్శకత అవసరం' అని ఎక్స్‌లో ఓ పోస్టులో రాసుకొచ్చారు.

## కుప్పకూలుతున్న స్టార్‌లింక్ శాటిలైట్!

ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్ ప్రాజెక్టులోని శాటిలైట్‌లో ఒకటి ఇటీవల అంతరిక్షం నుంచి అదుపుతప్పి భూమివైపు వస్తోంది. ఈ నెల 17వ తేదీన శాటిలైట్ 35956 భూమి నుంచి 418 కిలోమీటర్ల ఎత్తులో ఉంది. అది హఠాత్తుగా అక్కడి నుంచి కూలిపోవ డం మొదలైంది. దానిపై నియంత్రణను స్పేస్‌ఎక్స్ కోల్పోయింది. ఆ తర్వాత ఆ సంస్థ దీనిపై వివరణ ఇచ్చింది. "హఠాత్తుగా ఉప గ్రహంలో సాంకేతిక లోపం తలెత్తి ప్రొపెల్షన్ ట్యాంక్లోలో గ్యాస్ అత్యంత శక్తిమంతంగా బయటకు వెలువడింది. దీంతో ఒక్కసారిగా అది నాలుగు కిలోమీటర్ల కిందకు దూసుకొచ్చింది. ఆ తర్వాత కొన్ని భాగాలు విడిపోయి మెల్లగా కదలడం మొదలు పెట్టాయి. వారం రోజుల్లోగా భూవాతావరణంలోకి వచ్చి కూలిపోవచ్చు" అని ఎక్స్ పోస్టు చేసింది. శనివారం ఈ ఉపగ్రహ శకలాలు అమెరికాలోని అలాస్కా సమీపంలో గగనతలంలో ప్రయాణిస్తుండగా.. వెంటోర్టెక్ సంస్థకు చెందిన వరల్డ్ వ్యూ-3 అనే ఉపగ్రహం 241 కిలోమీటర్ల దూరం నుంచి హైరిజల్యూషన్ చిత్రాలను తీసింది. ఈ ఉపగ్రహం నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి లేదా భూమికి ఎటువంటి ముప్పు లేదని స్పేస్‌ఎక్స్ చెబుతోంది. ప్రస్తుతం అది ఐఎస్ఎస్ కంటే కిందే ఉందని వెల్లడించింది. ఇవి వాతావరణ ఘర్షణతో కాలిపోయే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో క్లింటన్ రాసలీలలు

### లక్షల పత్రాలు విడుదల చేసిన అమెరికా న్యాయశాఖ

వాషింగ్టన్: అమెరికా రాజకీయాలను కుదిపేస్తున్న 'ఎప్‌స్టీన్ ఫైల్స్'లో ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌తో పాటు మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ రాసలీలలు కూడా బయటకు వచ్చాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్దదిగా భావిస్తున్న ఈ లైంగిక కుంభకోణం సూత్రధారి జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ఆ దేశ రాజకీయ, వ్యాపార ప్రముఖులు, సెలబ్రిటీలకు ఉన్న సంబంధాలను వెల్లడి చేసే 6 లక్షల పేజీల డాక్యుమెంట్లను అమెరికా న్యాయశాఖ గత శుక్రవారం విడుదల చేసింది. ఈ పత్రాల విడుదలకు అనుమతిస్తూ అధ్యక్షుడు ట్రంప్ నవంబర్ 19న ఆదేశాలపై సంతకం చేయగా, సరిగ్గా నెల తర్వాత వాటిని బయటపెట్టారు. ఈ పత్రాల విడుదలకు ప్రతిపక్ష డెమోక్రాట్లు భారీ ఉద్యమమే నడిపారు. అయితే, తీరా ఆ పత్రాల్లో ట్రంప్ కంటే డెమోక్రాటిక్ నేత క్లింటన్ రాసలీలలే అధికంగా ఉండటం సంచలనంగా మారింది. ఎప్‌స్టీన్‌కు చెందిన లగ్జరీ చార్టర్డ్ విమానంలో క్లింటన్ ఓ యువతిని తన తొడపై కూర్చోబెట్టుకొని ప్రయాణం చేస్తున్న ఫొటోతోపాటు ఈత కొలనులో ఎప్‌స్టీన్ సహచరి, ఈ కుంభకోణంలో మరో ప్రధాన నిందితురాలు ఘిస్లైన్ మ్యాక్స్‌వెల్‌తో ఉన్న ఫొటో, బాత్ టబ్‌లో ఓ యువతితో మసాజ్ చేయించుకుంటున్న ఫొటో తాజాగా విడుదలైన పత్రాల్లో ఉన్నాయి. ఎప్‌స్టీన్‌తో మైఖేల్ జాక్సన్ కలిసి ఉన్న ఫొటో కూడా బయటకు వచ్చింది.

## దక్షిణాఫ్రికాలో కాల్పులు: 9 మంది మృతి

❑ ప్రిటోరియా సమీపంలో ఘటన



దక్షిణాఫ్రికాలో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. జోహెన్నెస్‌బర్గ్ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని ముష్కరులు జరిపిన ఈ కాల్పుల్లో 9 మంది మృతిచెందారు. ఆ దేశంలో ఈ నెల 6న ఇదే తరహాలో ప్రిటోరియా సమీపంలో కాల్పులు జరగ్గా.. తాజా ఘటన రెండోది. ఈ ఘటనతో అక్కడ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు అధికారులు. జోహెన్నెస్‌బర్గ్ శివారులోని బంగారు గనుల ప్రాంతం బెకర్స్‌డాల్ టావెర్న్ టౌన్‌షిప్‌లో ఈ దారుణం చోటు చేసుకుందని అక్కడి అధికారులు వెల్లడించారు. సుమారు డజను మందితో కూడిన గుంపు ఈ కాల్పులకు తెగబడగా.. ముగ్గురు చిన్నారులు సహా 9 మంది చనిపోయారని, మరో 10 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నామని, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. అయితే.. ఈ కాల్పులకు కచ్చితమైన కారణాలేవీ తెలియరాలేదని వారు అన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు స్పష్టం చేశారు. రెండు వాహనాల్లో అక్కడకు చేరుకున్న దుండగులు.. తొలుత ఓసారి కాల్పులు జరిపారు. దీంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురై పరుగులు తీశారు. పారిపోయేందుకు ప్రయత్నించగా.. మరోసారి కాల్పులకు దిగారు. అయితే.. అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్న ప్రాంతంలోనే ఈ కాల్పులు జరిగాయని అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్, సెప్టెంబర్ నెలల మధ్యలో రోజుకు సగటున 63 మంది ప్రాణాలు కోల్పోయారని అక్కడి నివేదికలు వెల్లడించాయి.

## భారత్ వ్యతిరేకి హాదీ అంత్యక్రియలకు యూనస్

భారత్ అంటే విద్వేషం కలిగిన ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ అంత్యక్రియలకు హాజరైన బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ యూనస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హాదీ ఆదర్శాలను ముందుకు తీసుకెళ్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ దేశం మర్చిపోలేని మంత్రాన్ని హాదీ అందరికీ అందించారని, అది ఎప్పటికీ తమ చెవుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటుందని యూనస్ అన్నారు. 'బంగ్లాదేశ్ ఉన్నంత కాలం ఉస్మాన్ హాదీ జీవించే ఉంటారు. నేను హాదీ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు మాత్రమే రాలేదు. ఉస్మాన్ హాదీ.. మీరు మాకు చెప్పిన మాటను నెరవేరుస్తామని హామీ ఇస్తున్నా. మీరు దేశ ప్రజలందరి హృదయాల్లో ఉన్నారు. దేశ ప్రజలందరూ మీ ఆదర్శాలను కొనసాగిస్తారు. ప్రపంచం ముందు బంగ్లా తలెత్తుకుని ఉంటుంది. ఎవరి ముందూ తలవంచద'ని యూనస్ వేలాది ముందు యూనస్ ప్రసంగించారు. భారత్‌తో స్నేహం కొనసాగించిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను గద్దె దింపడం కోసం జరిగిన విద్యార్థుల ఉద్యమంలో హాదీ కీలక పాత్ర పోషించారు. భారత్‌కు వ్యతిరేకంగా పలుసార్లు వ్యాఖ్యలు చేశారు. ఈ నెల ఆరంభంలో పలువురు గుర్తు తెలియని వ్యక్తులు హాదీపై దాడి చేశారు. దీంతో అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. శనివారం హాదీ అంత్యక్రియలు అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య జరిగాయి.





## బంగ్లాలో ఆగని హింస..బీఎన్‌పీ నేత ఇంటికి నిప్పు

### - ఏడేళ్ల కుమార్తె సజీవదహనం

ఢాకా: భారత్ అంటే విద్వేషం కలిగిన ఇంకిలాబ్ మోంచో విద్యార్థి నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ మరణాంతరం బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింసాకాండ తగ్గుముఖం పట్టలేదు. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నేత బేలాల్ హుస్సేన్ ఇంటికి దుండగులు నిప్పుపెట్టడంతో ఆయన ఏడేళ్ల కుమార్తె మంటల్లో సజీవదహనమైంది. శనివారం తెల్లవారుజాము ఒంటిగంట ప్రాంతంలో దుండగులు బేలాల్ హొస్సేన్ ఇంటికి బయట నుంచి తాళం వేసి పెట్రోల్ పోసి తగులబెట్టారని, మంటల్లో చిక్కుకున్న ఏడేళ్ల చిన్నారి అయేషా అక్తర్ సజీవ దహనమైందని 'డైలీ స్టార్' పత్రిక వెల్లడించింది. బెలాల్‌తో పాటు ఆయన మరో ఇద్దరు కుమార్తెలు సల్మా అక్తర్ (16), సమియా అక్తర్ (14) తీవ్రంగా గాయపడటంతో వారిని ఢాకా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలోని బర్న్ యూనిట్‌కు తరలించారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఢాకా ట్రిబ్యూన్ తెలిపింది. దుండగులు తమ ఇంటి తలుపులకు తాళాలు వేసి పెట్రోల్‌తో తగులబెట్టినట్టు బెలాల్ తల్లి ధ్రువీకరించారు.



### రెచ్చగొట్టిన యూనస్

ఒస్మాన్ హాదీ మరణాంతరం ఢాకా సహా పలు ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అల్లర్లు చెలరేగాయి. నిరసనకారులు 'డైలీ స్టార్', 'ప్రొథోమ్ అలో' పత్రికా కార్యాలయాల వెలుపల తీవ్ర నిరసనలకు దిగారు. హాదీకి అంతిమ వీడ్కోలు పలికేందుకు పెద్దఎత్తున జనం ఢాకాకు చేరుకోవడంతో భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య అంత్యక్రియలు నిర్వహిం చారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు మమహ్మద్ యూనస్ సైతం ఈ అంత్యక్రియలకు హాజరై సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ ఉన్నంత కాలం హాజీ జీవించే ఉంటారని, దేశం మర్చిపోలేని మంత్రానికి హాజీ అందరికీ అందించారని, అది ఎప్పటికీ తమ చెవుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటుందని అన్నారు.

# చివరి మెట్టుపై యువ భారత్ బోల్తా

- అండర్ 19 ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్ విజయం
- సమీర్ మిన్హాస్ భారీ శతకం



అండర్ 19 ఆసియా కప్ వన్డే టోర్నమెంట్ ఆరంభం నుంచి ఓటమి లేకుండా విజయ భేరి మోగిస్తూ వస్తున్న భారత యువ జట్టు.. ఆఖరి మెట్టుపై బోల్తా పడింది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో టీమిండియాపై పాకిస్థాన్ ఘన విజయం సాధించింది. 348 పరుగుల భారీ లక్ష్యంతో ఛేదనకి దిగిన టీమిండియా బ్యాటర్లు చతికిల పడ్డారు. పాక్ బౌలర్ల ధాటికి కుప్పకూలారు. కేవలం 26.2 ఓవర్లు ఆడి 156 పరుగులే చేసింది. దీంతో 191 పరుగుల భారీ తేడాతో పాకిస్తాన్‌పై ఓటమి పాలైంది.

సెంచరీల సంచలనం వైభవ్ సూర్యవంశీ(26).. పాకిస్థాన్‌తో మ్యాచుల్లోనే విఫలమవుతున్నాడు. తాజాగా మళ్లీ అదే పునరావృతం అయింది. ఆరోన్ జార్జ్(16),ఆయుశ్ మాత్రే(2), విహాన్ మల్హోత్ర(7), వేదాంత్ త్రివేది(9), అభిజ్ఞాన్ కుందు(13), కాన్షిక్ చౌహాన్(9), ఖిలాన్ పటేల్(19), హేనిల్ పటేల్(6) తీవ్రంగా నిరాశ పర్చారు. ఒక్కరు కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయారు. పదో స్థానంలో వచ్చిన దీపేశ్ దేవేంద్రన్ (36) టాప్ స్కోరర్‌గా నిలవడం విశేషం. ఒక దశలో 120 పరుగులకే భారత్ తొమ్మిది వికెట్లు కోల్పోగా.. దీపేశ్ పోరాటంతో స్కోరు 150 దాటింది. కిషాన్ కుమార్(3) నాటౌట్‌గా నిలిచాడు. పాక్ బౌలర్లలో అలీ రజా 4 కీలక వికెట్లు తీసి భారత జట్టు పతనాన్ని శాసించాడు. మహ్మద్ సయ్యం, అబ్దుల్ సుభాన్, హుజైఫా తలో రెండు వికెట్లు పడగొట్టారు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాక్.. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 347 పరుగులు చేసింది. ఓపెనర్ సమీర్ మిన్హాస్ (172) భారీ శతకంతో విరుచుకుపడ్డాడు. అహ్మద్ హుస్సేన్ (56) హాఫ్ సెంచరీ చేశాడు. ఉస్మాన్ ఖాన్ (35), ఫర్హాన్ యూసుఫ్ (19), హంజా జహూర్ (18) పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ 3, హెనిల్ పటేల్ 2, ఖిలాన్ పటేల్ 2, కాన్షిక్ చౌహాన్ ఒక వికెట్ పడగొట్టారు.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాక్.. భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 347 పరుగులు చేసింది. ఓపెనర్ సమీర్ మిన్హాస్ (172: 113 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్సులు) భారీ శతకంతో విరుచుకుపడ్డాడు. అహ్మద్ హుస్సేన్ (56: 72 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీ చేశాడు. ఉస్మాన్ ఖాన్ (35), ఫర్హాన్ యూసుఫ్ (19), హంజా జహూర్ (18) పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ 3, హెనిల్ పటేల్ 2, ఖిలాన్ పటేల్ 2, కాన్షిక్ చౌహాన్ ఒక వికెట్ పడగొట్టారు. ఇన్నింగ్స్ మొదలైన కాసేపటికే హంజా జహూర్‌ను హెనిల్ పటేల్ వెనక్కి పంపాడు. తర్వాత ఉస్మాన్ ఖాన్‌తోకలిసి సమీర్ ఇన్నింగ్సును ముందుకు నడిపించాడు. ఈ జోడీ 79 బంతుల్లో 92 పరుగులు జోడించింది. ఉస్మాన్‌ను ఖిలాన్ పటేల్ ఔట్ చేసిన అనంతరం అహ్మద్ హుస్సేన్‌తో జతకట్టిన సమీర్.. నిలకడగా బౌండరీలు బాదాడు. 125 బంతుల్లో 137 పరుగులు చేసిన వీరిద్దరి భాగస్వామ్యాన్ని ఖిలాన్ పటేల్ విడదీశాడు.హుస్సేన్ ఔటైన తర్వాత మిన్హాస్ దూకుడు పెంచాడు. దీపేశ్ వేసిన 43 ఓవర్లో రెండు సిక్సులు, ఓ ఫోర్ బాదాడు. సమీర్ అదే ఓవర్లో భారీ షాట్ ఆడి కాన్షిక్ చౌహాన్‌కు చిక్కాడు. అప్పటికి పాక్ స్కోరు 302/4. చివరి ఏడు ఓవర్లలో పాక్ 4 వికెట్లు కోల్పోయి 45 పరుగులు చేసింది.

## అలవోకగా కొట్టేశారు

- తొలి టీ 20 భారత మహిళలదే
- శ్రీలంకపై 8 వికెట్లతో గెలుపు
- జెమీమా రోడ్రిగ్స్ అర్ధ శతకం

విశాఖపట్నం వేదికగా శ్రీలంకతో ఆదివారం జరిగిన తొలి టీ20లో టీమిండియా మహిళల జట్టు అలవోక విజయం సాధించింది. 122 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్.. 14.4 ఓవర్లలోనే రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. దీంతో శ్రీలంకపై భారత



మహిళల జట్టు తొలి మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. జెమీమా రోడ్రిగ్స్(69) అర్ధ శతకంతో అదరగొట్టి అజేయంగా నిలిచింది. మరో ఎండ్‌లో కెప్టెన్ హర్మన్ ప్రీత్ (15) నాటౌట్‌గా నిలిచింది. షెఫాలీ వర్మ(9), స్మ ృతి మంధాన(25) ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయారు. శ్రీలంక బౌలర్లలో కవింది, రణవీర చెరో వికెట్ తీశారు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక తడబడింది. నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. ఓపెనర్ గుణరత్నే(39) టాప్ స్కోరర్. కెప్టెన్ చమరి ఆటపట్టు (15), హాసిని పెరీరా (20), హర్షిత (21) పర్వాలేదనిపించారు. భారత్ బౌలర్లలో క్రాంతి గౌడ్, దీప్తి శర్మ, శ్రీచరణి తలో వికెట్ తీశారు.

## విజయ్ హజారే టోర్నీలో సంజూ

వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచ కప్-2026 కోసం ఎంపిక చేసిన భారత జట్టులో స్థానం పొందిన స్టార్



వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ-2025లో ఆడేందుకు సిద్ధమయ్యాడు. విజయ్ హజారే ట్రోఫీ కోసం కేరళ క్రికెట్ అసోసియేషన్ శాంసన్‌ను జట్టులోకి ఎంపిక చేసింది. ఈ నెల 19న సౌతాఫ్రికాతో జరిగిన చివరి టీ20లో సంజూ అద్భుత ప్రదర్శన చేశాడు. కేవలం21 బంతుల్లో 37 పరుగులు చేసి. భారత్ భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. భారత టీ20 టీ20 జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్న సంజూ శాంసన్.. ఇప్పుడు వన్డే జట్టులోకి కూడా రావాలని తహతహలాడు తున్నాడు. వాస్తవానికి సంజూకు వన్డేల్లో అద్భుతమైన రికార్డు ఉంది. శాంసన్ ఇప్పటివరకు ఇండియా తరఫున 16 వన్డేలు ఆడి 56.67 సగటుతో 510 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ విజయ్ హజారే ట్రోఫీలో సంజూ రాణిస్తే, భారత వన్డే జట్టులోకి రీఎంట్రీకి మార్గం సుగమం అవుతుంది. అందుకే ఈ టోర్నీలో ఆడాలని సంజూ నిర్ణయించుకున్నాడు. కాగా ఈ ఏడాది విజయ్ హజారే ట్రోర్నీలో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రిషబ్ పంత్ వంటి స్టార్ ప్లేయర్లు కూడా ఆడనున్నారు.

కాగా కేరళ జట్టుకు యువ ఓపెనర్ రోహన్ కున్నుమ్మల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసినట్లు కేరళ క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. అలానే ఐపీఎల్-2025లో ముంబై ఇండియన్స్ తరపున రాణించిన స్పిన్నర్ విఘ్నేష్ పుత్తూర్ కు జట్టులో స్థానం లభించింది. కేరళ జట్టులో ఎండీ నిదీష్, విష్ణు వినోద్, మహ్మద్ అజారుద్దీన్, వంటి అనుభవం ఉన్న ఆటగాళ్లు ఉన్నారు. విజయ్ హజారే టోర్నీలో కేరళ జట్టు గ్రూపు-ఈలో ఉంది. ఈ గ్రూప్‌లో కేరళతో పాటు త్రిపుర, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, జార్ఖండ్, పాండిచ్చేరి, తమిళనాడు జట్లు ఉన్నాయి.



## డెవాన్ కాన్వే రికార్డు

న్యూజిలాండ్ స్టార్ ఓపెనర్ డెవాన్ కాన్వే చరిత్ర సృష్టించాడు. న్యూజలాండ్‌లోని మౌంట్ మాంగనుయ్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడో టెస్టులో డెవాన్ కాన్వే అదరగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీతో చెలరేగిన కాన్వే.. రెండో ఇన్నింగ్స్‌లోనూ శతకం బాదాడు. దీంతో ఒకే టెస్టు మ్యాచ్‌లో డబుల్ సెంచరీ, సెంచరీ సాధించిన తొలి న్యూజిలాండ్ బ్యాటర్‌గా కాన్వే రికార్డ్ క్రియేట్ చేశాడు. ఇప్పటి వరకు ఏ కివీస్ ప్లేయర్ కూడా ఈ ఘనత సాధించలేదు. అలానే ప్రపంచ క్రికెట్‌లో ఈ ఫీట్ సాధించిన 10వ బ్యాటర్‌గా కాన్వే నిలిచాడు. విండీస్ తో జరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో కాన్వే 367బంతుల్లో 31ఫోర్లతో 227 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా అదే ఫామ్‌తో 139 బంతుల్లో వంద పరుగులు చేశాడు. అందులో 8ఫోర్లు,3 సిక్స్‌లు ఉన్నాయి. గత రెండేళ్లుగా ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడ్డ కాన్వే ఈ ఏడాది మాత్రం దుమ్ములేపాడు. ఐదు టెస్టు మ్యాచ్‌ల్లో 87.12 సగటుతో 697 పరుగులు సాధించారు.

ఇక మూడో టెస్టులో 452 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన విండీస్ డ్రా చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. నాలుగో రోజు ఆటముగిసే సమయానికి కరేబియన్ జట్టు తమ సెకెండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 43 పరుగులు చేసింది. విండీస్ జట్టు విజయానికి ఇంకా 419 పరుగులు కావాలి. క్రీజులో బ్రాండెన్ కింగ్(37), క్యాంప్‌బెల్(2) ఉన్నారు.

అంతకుముందు టాస్ గెలిచిన న్యూజిలాండ్ బ్యాటింగ్ దిగింది. తొలి ఇన్నింగ్స్‌లో 575 పరుగుల భారీ స్కోర్ చేసి డిక్లేర్ ఇచ్చింది. ఆ తర్వాత తమ సెకెండ్ ఇన్నింగ్స్‌ను కూడా 306/2 వద్ద డిక్లేర్ చేసింది. కివీస్ బ్యాటర్లలో కాన్వేతో పాటు టామ్‌లాథమ్ కూడా శతక్కొట్టాడు.తొలి ఇన్నింగ్స్‌లో లభించిన ఆధిక్యాన్ని జోడించి విండీస్ ముందు 452లక్ష్యాన్ని ఉంచింది.

ఇక విండీస్ కూడా తమ మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతంగా పోరాడింది. ఓపెనర్లు బ్రాండన్ కింగ్ (63), జాన్ కాంప్‌బెల్ (45) మంచి ఆరంభం ఇవ్వగా.. కవేమ్ హాడ్జ్ (123) అజేయ సెంచరీతో ఆకట్టుకున్నాడు. దీంతో విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 420 పరుగులకు ఆలౌట్ అయింది.

## అదరగొట్టిన ఆస్ట్రేలియా

- మూడో టెస్ట్‌లోనూ ఘన విజయం
- మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే 3-0తో యాషెస్ సిరీస్ కైవసం



సొంతగడ్డపై అటు బ్యాటింగ్.. ఇటు బౌలింగ్‌లో అదరగొడుతోన్న ఆస్ట్రేలియా యాషెస్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. అడిలైడ్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో ఇంగ్లాండ్‌పై 82 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 5 మ్యాచ్‌ల సిరీస్‌లో మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే 3-0 ఆధిక్యంతో పాటు సిరీస్‌నూ కైవసం చేసుకుంది. అలెక్స్ కేరీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డ్ లభించింది.

కష్ట సాధ్యమైన 435 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. తమ రెండో ఇన్నింగ్స్‌లో 352 పరుగులకే పరిమితమైంది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో జాక్ క్రాలీ (85), జేమీ స్మిత్(60), విల్‌జాక్స్ (47) మాత్రమే రాణించారు. మిగతా బ్యాట్స్‌మన్ విఫలమవడంతో 82 పరుగులతో పరాజయం తప్పలేదు. ఆసీస్ బౌలర్లలో కెప్టెన్ పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్ తలో 3 వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. బోలండ్ ఒక వికెట్ చేజిక్కించుకున్నాడు.

అంతకముందు.. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 349 పరుగులకు అలౌటైంది. ట్రావిస్ హెడ్(170) భారీ సెంచరీతో రాణించగా.. అలెక్స్ కేరీ(72) అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్ అంతా చెప్పుకోదగ్గ స్థాయిలో పరుగులు సాధించకపోవడంతో ఆశించిన దానికంటే తక్కువ స్కోరు చేయగలిగింది. ఇంగ్లంగ్ బౌలర్లలో జోష్ టంగ్ 4వికెట్లతో చెలరేగగా.. బ్రైడన్ కార్స్ 3వికెట్లతో అలరించాడు. కెప్టెన్ స్టోక్స్, అర్చర్,విల్‌జాక్స్ తలో వికెట్ తీశారు.

ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్.. తొలి ఇన్నింగ్స్‌లో అలెక్స్ కేరీ(106) సెంచరీ సాధించడంతో 371 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా (82), మిచెల్ స్టార్క్ (54) హాఫ్ సెంచరీలు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 286 పరుగులకే అలౌటైంది. ఆ టీమ్‌లో కెప్టెన్ బెన్ స్టోక్స్(83), పదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన అర్చర్ (51) హాఫ్ సెంచరీల సాయంతో పర్వాలేదనిపించే స్కోరు చేయగలిగింది.

ఆస్ట్రేలియా బ్యాటర్ అలెక్స్ కేరీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు. కేరీ ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ 106, రెండో ఇన్నింగ్స్ లో 72 పరుగులు చేశాడు. నాలుగో టెస్టు డిసెంబరు 26న మెల్బోర్న్ వేదికగా ప్రారంభంకానుంది.

చైతన్య రథం
# సినిమా





## ఏఐని ఇలా కూడా ఆడుకోవచ్చు..

సినిమా ప్రమోషన్లలో దర్శకుడు అనిల్ రావిపూడి స్టయిలే వేరు. విభిన్నంగా ప్రచారం చేస్తూ సినిమాని ప్రేక్షకుల్లోకి తీసుకెళుతుంటారు. ఆ క్రమంలోనే ఇప్పుడాయన తన తాజా సినిమా మన శంకర వరప్రసాద్‌కు అదే ట్రెండ్‌ను ఫాలో అయ్యారు. తానూ 'ఏఐ' సాయంతో ఓ ఆసక్తికర వీడియో క్రియేట్ చేశారు. దానిని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. 'అలా నేను చూస్తూ పెరిగిన మెగాస్టార్ నుంచి.. ఇలా నేను డైరెక్ట్ చేసే మెగాస్టార్ వరకు' అని ఆ వీడియోకు క్యాప్షన్ పెట్టారు. చిరు హిట్ సినిమాల (ఖైదీ, ఇంద్ర, ఠాగూర్, శంకర్‌దాదా ఎంబీబీఎస్, తదితర) సెట్స్‌కి వెళ్లిన అనిల్ ఆయనతో సెల్ఫీ దిగినట్లుగా ఏఐ సాయంలో ఈ వీడియో రూపొందించారు. చిరు గెటప్‌ను బట్టి ఆయా సినిమాల్లోని డైలాగ్/ పాటలు వీడియోలో వినిపిస్తాయి. చిరంజీవి హీరోగా అనిల్ తెరకెక్కిస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' 2026 జనవరి 12న విడుదల కానున్న సంగతి తెలిసిందే.

ఒకప్పుడు టీవీ ముందు కూర్చొని, మెగాస్టార్ ఎంట్రీకి ఈలలు వేసిన చిన్నోడిని నేను...ఆయన స్టెప్స్‌కి స్క్రీన్ ముందు గంతులేసిన అభిమానిని.. కాలం గడిచింది.. కలలు పెద్దవి అయ్యాయి..అవే కలలు నన్ను కెమెరా వెనుక నిలబెట్టాయి.. ఇప్పుడు నేను చూస్తూ పెరిగిన మెగాస్టార్ నుంచి, నేను డైరెక్ట్ చేసే మెగాస్టార్ వరకూ ట్రెండ్‌తోపాటు వెళ్తున్నా.. ఏఐని ఇలా పద్ధతిగా కూడా వాడుకోవచ్చు' అంటూ ఎక్స్‌లో అనిల్ రావిపూడి పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

## ప్రస్తుత మార్కెట్‌లో ఇదే పెద్ద మొత్తం..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ద రాజా సాబ్' సినిమాకు సంబంధించిన ఆర్థికపరమైన విషయాలపై ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న వార్తలపై చిత్ర నిర్మాత టి.జి విశ్వప్రసాద్ స్పందించారు. ఆర్థిక పరమైన అన్ని విషయాలను ఇప్పటికే పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. తాజాగా 'రాజా సాబ్' ఓటీటీ డీల్ పై నిర్మాత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. 'రాజా సాబ్‌కు అనుకున్నంత పెద్ద మొత్తం నాన్ థియేట్రికల్ రైట్స్ నుంచి రాలేదు. కానీ మార్కెట్ అలా ఉంది కాబట్టి దానికి అనుగుణంగానే మేం అమ్మకం చేశాం. అయినా సినిమా బాక్సాఫీస్ దగ్గర రాజా సాబ్ అద్భుత విజయం ఖాయం. ప్రొడక్షన్ ఖర్చులను బయటపెట్టలేం. మాకు, అభిమానులకు థియేటర్ ఇంపాక్టే ముఖ్యం. సినిమా విడుదల తర్వాత స్క్రీన్లే మాట్లాడతాయి. అలానే రాజా సాబ్‌కు వచ్చిన నాన్-థియేట్రికల్ వాల్యుయేషన్ ప్రస్తుత మార్కెట్‌లో హైయెస్ట్ అని టి.జి విశ్వ ప్రసాద్ పేర్కొన్నారు.

రొమాంటిక్ కామెడీ హారర్ మూవీగా రూపొందుతున్న ఈ చిత్రంలో మాళవికా మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో జనవరి 9న ఈ సినిమా విడుదల కానుంది. పాజిటివ్ టాక్ వస్తే 'రాజా సాబ్' బాక్సాఫీస్ దగ్గర బీభత్సం సృష్టించటం ఖాయం. ఇప్పటికే టీజర్, రెండు పాటలు విడుదల కాగా.. డిసెంబర్ 27న ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులోనే అభిమానుల కోసం కొత్త ట్రైలర్ కూడా లాంచ్ చేయనున్నట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. అలానే మరో రెండు పాటలు రిలీజ్‌కు ముందే వచ్చేస్తాయి.

ఇక పొంగల్ బరిలో దిగుతున్న 'రాజా సాబ్'కు మెగాస్టార్ చిరంజీవి మన శంకరవర ప్రసాద్, నవీన్ పోలిశెట్టి అనగనగ ఒక రాజు, రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి పోటీ ఇవ్వనున్నాయి. ఈ చిత్రాలకు 'రాజా సాబ్' ఎలాంటి సమాధానం ఇస్తాడో చూడాలంటే మరికొన్ని రోజులు ఎదురుచూడక తప్పదు.

## వారణాసికి అంత బడ్జెట్టా?



దర్శకధీరుడు రాజమౌళి- ప్రిన్స్ మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తోన్న అడ్వెంచరస్ మూవీ వారణాసి బడ్జెట్‌పై ఎప్పటికప్పుడు సంచలనాత్మక వార్తలు బయటకు వస్తున్నాయి. ఇటీవల ఈ మూవీ టైటిల్ ప్రకటించేందుకే భారీ ఈవెంట్ నిర్వహించారు. గ్లోబ్ ట్రాటర్ పేరుతో నిర్వహించిన ఈవెంట్‌లో వారణాసి టైటిల్ విడుదల చేశారు. ఈ సినిమాపై ఇటు అభిమానుల్లో, అటు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెల కొన్నాయి. ఈ మూవీలో హీరోయిన్‌గాబాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా కనిపించనుంది.

ఈ మూవీ బడ్జెట్‌పై ఇప్పటికే టాలీవుడ్లో చర్చ మొదలైంది. రాజమౌళి అంటేనే భారీ బడ్జెట్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్.ఇప్పటికే ఆర్‌ఆర్‌ఆర్‌కు రూ.600 కోట్లు ఖర్చు పెట్టిన రాజమౌళి.. ఈ సినిమాకు అంతకుమించి ఖర్చు పెడుతున్నట్లుగా అంచనావేస్తున్నారు. ఈ అడ్వెంచరస్ మూవీకి దాదాపు రూ.1200 కోట్లకు పైగానే వెచ్చించనున్నట్లు సమాచారం. అయితే ఇది అధికారికంగా ప్రకటించపోయినా వెయ్యి కోట్లకు పైగానే ఉండొచ్చని సినీ విశ్లేషకుల అంచనా.

ఈ క్రమంలో వారణాసి బడ్జెట్‌పై ఒక షో లో ప్రియాంక చోప్రా ఆసక్తికర సమాధానం చెప్పింది.ది కపిల్ శర్మ షోకు హాజరైన ప్రియాంకను ఆయన ఒక సరదా ప్రశ్న అడిగాడు. వారణాసి మూవీ బడ్జెట్ రూ.1300 కోట్లు అని విన్నాం. కానీ మీరు ఈ ప్రాజెక్ట్‌లో జాయిన్ అయ్యాక అది కాస్తా డబుల్ అయిందని తెలిసింది. ఇది నిజమేనా? అని ప్రియాంకను అడిగారు. దీనికి హీరోయిన్ స్పందిస్తూ.. అంటే బడ్జెట్లో సగం డబ్బులు నాఖాతాలోకే వచ్చాయని చెబుతున్నారా?అంటూ ఫన్నీగా సమాధానమిచ్చింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## శంబాల ట్రైలర్ అదిరింది



ఆది సాయి కుమార్, అర్చన అయ్యర్, స్వాసిక లీడ్ రోల్స్‌లో తెరకెక్కిన చిత్రం శంబాల. ఏ (యాడ్ ఇన్ఫినిటం) ఫేం యుగంధర్ ముని రచన, దర్శకత్వం చుశాడు. ఈసినిమా డిసెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ఎదుటకు రానుంది. ఈనేపథ్యంలో ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన పాటలు, గ్లింప్స్ , టీజర్ అన్ని సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి.

అయితే సినిమాకు మరో మూడు రోజుల సమయమే ఉండగా తాజాగా.. ఆదివారం ఈ సినిమా ట్రైలర్‌ను నాచురల్ స్టార్ నాని చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ట్రైలర్ రిలీజ్ చేసిన అనంతరం నాని మాట్లాడుతూ.. "శంబాల' ట్రైలర్‌ని ఇప్పుడే చూశాను. అద్భుతంగా ఉంది. ఇలాంటి జానర్ చిత్రాల్నే ఆడియెన్స్ ఇప్పుడు కోరుకుంటున్నారు. ఇలాంటి సినిమాల్ని కరెక్ట్‌గా చేస్తే.. టెక్నికల్‌గా, మేకింగ్ పరంగా సెట్ అయితే ఎలాంటి ఇంపాక్ట్‌ను క్రియేట్ చేస్తుందో ఇది వరకే చూశాం. ఈ ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. బ్యాక్ గ్రౌండ్ లో వచ్చే ఇంగ్లీష్ సాంగ్ కూడా అదిరిపోయింది. ఆ పాట చాలా స్టయిలిష్‌గా ఉంది. ఆది నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. మంచి నటుడు, మంచి డ్యాన్సర్. మంచి నటుడికి మంచి సినిమా పడితే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 'శంబాల'తో ఆదికి మంచి విజయం దక్కాలి. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలి. 'శంబాల' టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

ఇక ఈ ట్రైలర్‌ను చూస్తే మేకర్స్ ముందు నుంచి చెబుతూ వస్తున్నట్టుగానే ఔట్ అండ్ మిస్టిక్ హర్రర్ థ్రిల్లర్‌తో ఏదో పెద్ద విషయం ఉంది అని అనిపించేలా థ్రిల్ చేసేలా ఉంది. ఆకాశం నుంచి ఉల్క పడటం, ఆ ఉల్కను కట్టడి చేసేందుకు పూజలు చేయడం, మఠాధిపతుల్ని తీసుకు రావడం, ఊర్లో వింత వింత ఘటనలు చోటు చేసుకోవడం, ప్రజల ప్రాణాలు పోవడం మధ్యలో ఈ మిస్టరీని ఛేదించేందుకు నాస్తికుడైన హీరో రంగంలోకి దిగడం సడన్‌గా హర్రర్ షాట్లతో ట్రైలర్ బాగా కట్ చేశారు. ఈ సారి ఆదికి హిట్ గ్యారంటీగా పడుతుందనేలా ప్రామిసింగ్‌గా ఉంది.

## అడవి బిడ్డలకు.. పోలీసులకు జరిగే యుద్ధం



హర్ష, అనూప్, ఇనయా సుల్తానా, లతా రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం మదం. వంశీకృష్ణ మల్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సూర్యదేవర రవీంద్రనాథ్, రమేష్ బాబు కొయ్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా మదం ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. రా అండ్ రస్టిక్‌గా ట్రైలర్ ఉండదంతో సినిమాపై ఆసక్తి పెరుగుతోంది.

మదం సినిమా కథను ట్రైలర్‌లో అంతగా చూపించలేదు. కానీ, అడవి తల్లి బిడ్డలకు.. పోలీసులకు మధ్య జరిగే యుద్ధంలా కనిపిస్తుంది. ట్రైలర్ మొత్తం చాలా రస్టిక్‌గా అనిపిస్తుంది. అంతా గొడవలు, బూతులు, కొన్ని కొన్ని రొమాంటిక్ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. రమేష్ బాబు కొయ్య డైలాగ్స్ చాలా ఘాటుగా ఉన్నాయి. ట్రైలర్ చూస్తుంటే మంచి కథతో ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఇక ఇనయా సుల్తానా సీన్స్, డైలాగ్స్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయనిపిస్తోంది. జనవరి 1న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

## సీనియర్లతో నటిస్తే తప్పేముంది?

టాలీవుడ్‌లో ఒక ఆసక్తికరమైన ట్రెండ్ ఉంది. కొత్త తరం హీరోయిన్లు ఎక్కువ మంది యంగ్ హీరోస్ పక్కన నటించడానికే మొగ్గు చూపుతారు. ఎందుకో తెలీదు గానీ, తమ కెరీర్ ఆరంభంలోనే సీనియర్ హీరోస్ సరసన నటించాలంటే కొందరు హీరోయిన్లు వెనుకంజ వేస్తారు. కానీ, ఇప్పుడు ఈ పాత లెక్కలన్నిటినీ మార్చేస్తూ, టాలీవుడ్ దృష్టిని ఆకర్షిస్తోంది కన్నడ బ్యూటీ ఆషికా రంగనాథ్. కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అమిగోస్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఆషికా. ఆ వెంటనే, కింగ్ నాగార్జున సరసన నా సామి రంగ సినిమాలో మెరిసింది. ఈ సినిమాలో తన గ్లామర్ షోతో పాటు, నటనలోనూ మంచి మార్కులు కొట్టేసింది. ఆ సినిమా హిట్ టాక్ తెచ్చుకున్నప్పటికీ కొద్దిగా వెనకబడింది. అయితే, ఆమె ఎంచుకుంటున్న సినిమాలు అందరికీ ఆశ్చర్యం కలిగిస్తున్నాయి.

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, మల్లిడి వశిష్ట దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న విశ్వంభర సినిమాలో ఆషికా మెయిన్ లీడ్‌గా నటిస్తోంది. మెగాస్టార్ లాంటి లెజెండరీ హీరో సినిమాలో ఛాన్స్ అంటే ఆషికా ఎంత లక్కీనో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉండగానే, తాజాగా మాస్ మహారాజా రవితేజ హీరోగా చేస్తున్న భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలోనూ హీరోయిన్‌గా ఎంపికైంది. వరుసగా ముగ్గురు సీనియర్ హీరోల సినిమాల్లో మెయిన్ లీడ్ ఛాన్స్ కొట్టేయడం అనేది ఇండస్ట్రీలో ఒక కొత్త ట్రెండ్‌కు నాంది పలుకుతోంది.

ఆషికా వరుసగా సీనియర్ హీరోల సినిమాలనే ఎంచుకోవడంపై ఇటీవల భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా ప్రెస్ మీట్‌లో ఆమెకు ప్రశ్న ఎదురైంది. దానికి ఆమె ఇచ్చిన సమాధానం మరింత ఆసక్తిని పెంచింది. ఎటువంటి దాపరికాలు లేకుండా, సీనియర్ హీరోలతో సినిమా చేయడంలో తప్పేముంది అంటూ ఓపెన్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఈ స్టేట్‌మెంట్ వెనుక ఒక స్పష్టమైన అభిప్రాయం ఉంది. సీనియర్ హీరోల సినిమాలలో నటించడం వలన కెరీర్‌కు ఎటువంటి నష్టం లేదని, పైగా వారి అనుభవం, స్టార్‌డమ్ తమకు మరింత ప్లస్ అవుతుందని ఆమె గట్టిగా నమ్ముతోంది.

